ఓం శ్రీగురు చరణారవిందాభ్యాం నమః
ఓం శ్రీమహా గణపతయే నమః
ఓం సరస్వత్యై నమః
హరిః ఓం

### 1) భూపాలం - ఆది తాళమ్

మేలుకో శ్రీవేంకటేశ మేలుకో శేషాద్రివాస ||మేలుకో||
మంగళ మూర్తి మేలుకోవయ్య నీనగు మోము జూప ||మేలుకో||
కరుణింప వేగ రావయ్య అదిగదిగో నీ దాసానుదాసులు
అజ రుద్రాదులు తత్త్వ జ్ఞానులు వేచియున్నారు ||మేలుకో||
దధి నవనీత క్షీరములు ఆరగింప రావయ్య సన్నుతాంగ
నీవిందు మా హృదయానందము గాదే క్షీరసాగర విహార ||మేలుకో||
రాజీవ లోచన రమ్య గుణ ధామ నా మొఱాలకింప రావయ్య
దీనావన అనాథుల అహర్నిశలు ఆదుకొన రావయ్య ||మేలుకో||
పురందర రామదాసన్నమయ్య త్యాగరాజాది హరిదాసుల
దివ్య గానములు విన రావయ్య సామగాన విలోల ||మేలుకో||

### 2) బేగడ / రాగమాలిక - ఆది తాళమ్

అతులిత హరినామ సంకీర్తనము నిరతము హృద్గతమని ||అతులిత||
కొలిచెద నిన్నే నిరవధి సుఖదాయక కమలా మనోహర ||అతులిత||
భావములోన భావ్యమందున, నే జపించునది నీ ఓంకార ప్రణవనాదమే
నే ఊహాగానము సేయు సప్త స్వరార్ణవ ప్రేరిత రాగాలాపనచే రంజిల్లు ||అతులిత||
నే చేయు నీరూప కల్పన షడ్జమ శ్రుతి ధ్వనియే తానము
అలరు అనంతము, పలుపలు విధాల పాడేను నీతారక
నామ కీర్తన పల్లవితో మేళవించి, స్వర రాగ రంజితమౌ
అనుపల్లవితో విన సొంపుగా గానము చేయు వాడనురా ||అతులిత||
సరాగాల రాల్గరగించు విమల గాంధర్వముతో
నే గానము చేయు చరణ పంక్తి నీ దివ్య చరణాభివందన
స్తోత్రమే, శ్రీహరిదాసులు నిరతము వినుతించు ||అతులిత||
గతి ప్రస్తార యుత లయవిన్యాసమే తిల్లాన ధృతప్లుత
పద న్యాసాత్త సౌరభము, అదే హరి పద సౌరభము
తధింత తధింత తకిటధిమి ధిమి ధిమి తధీం
తకిటధిమి తకిటధిమి తకిట హం తధీం
జయజయ సకల భువనాశ్రయం సద్యతిభి

సేవ్యం విష్ణుం విశ్వ గురుం, విరాజిల్లు||అతులిత||

**3) ఆరభి /రాగమాలిక - ఆది తాళమ్**

కొలువగ రారే కోదండ రాముని నేత్రాభిరాముని రాముని||కొలువ||
జగదభిరాముని సీతాభిరాముని శుకాలాపాభిరాముని||కొలువ||
చూడ చక్కనయ్యను రామయ్యను చూడ వేయి కనులు
చాలునా నా పావన రాముని, సద్గుణ గానము విన
ఈ వీనులు చాలునా నారద గాన లోలుని నతజన పాలుని||కొలువ||
చేతులారంగ శ్రీకరుని పద పంకజముల బంటు రీతి
పూజింప చాలునా వేయి కరములైనను,
సొంపుగా శ్రీరంగ రంగని చిద్విలాసాల
వర్ణింప తరమా మేటి పండితారాధ్యులకైన, రారే||కొలువ||
దివ్య మంగళ ధాముని వనమాలా ధరుని సేవమించిన
సర్వ రోగ నివారిణి పరమౌషధ మేదిరా, ఆ పరంధాముని
ఓ రామ జయ రామ శృంగార రామ అను ఈ హరిదాసుని
శ్రీరామ చింతనామృతముచే జిహ్వ చాపల్యము తీరదా||కొలువ||

**4) శహన /రాగమాలిక - ఆది తాళమ్**

ఎంతని వేడేదిరా నిను నేనెందు వెదికేదిరా||ఎంతని||
నిను కనుగొన ఈ తనువు ఈ కనులు చాలునా|| ఎంతని||
గోదావరీ సలిల సంస్థిత భద్రాద్రి నందుందువేమో చూతమన్న దొరకునా
సమయము ననుజూడ, భ్రాతృభిస్సహిత సీతా సమేతునికి, తిరుగునట మారుతి
వెన్నంటి నిరతము, స్థిరముగా నెలకొన్న యాదగిరి లక్ష్మి నృసింహుని
చేరువకు పోదమన్న నీసాటి వైరి తనయుడనా నీ చూపు తగల||ఎంతని|
శేషాద్రి శిఖరాన నెలకొన్న శ్రీవేంకటేశు కడకు నేగి చూతమంటే
ఇద్దరు సతులు ఇరువైపుల నెకసక్కెము లాడుచుండ నేనొక లెక్కయా
భోగీంద్ర శయనుడు శ్రీరంగశాయి దరి చేరుదమన్న పట్టపురాణు లెనిమిది మంది
ఇందీవరాక్షులు పదునారు వేలు నీచుట్టు ముట్టి యుందురు ఎల్ల వేళల||ఎంతని||
గురుపుర పతి పాహిమాం అని నీ పదములు పట్టుదునన్న
నారాయణీయ కథనము తెలియునా అనెదవు, అల వైకుంఠ పురములో
ఆమూల సౌధములో రమా వినోదితుడవైన శ్రీహరి నిను చూతమంటే
ఈ శ్రీహరిదాసునికి బొందితో వైకుంఠ ప్రాప్తి యున్నదో లేదో, అరయ||ఎంతని||

**5) కానడ - ఏక తాళమ్**

కృపా నిలయమైన జగద్గురు మూర్తి నీకు వందనములు||కృపా||
అజుడందురు నిను భవుడందురు కొందరు

మాధవుడందురు మఱి కొందరు, మాయందు నిరతము
వెలయు మా సద్గురువు నీవే అందును మహిత గుణ ధామ ||కృపా||
పరికింప అన్ని రూపుల అణువణువున గురువై వెలుగు
మా కులపతివి శ్రీహరివి నీవే, శ్రీసత్య నారాయణుడవు
ఈ గురుపూర్ణిమ నాటి జ్యోతిర్మయుడవు ||కృపా||
తెలిసిన సుజ్ఞానికి అన్నియూ తెలియునట
నీ గరిమ నీ మహిమ, తెలియని అజ్ఞానికేమి తెలియును
ఈ హరిదాసుడు సేయు గురు పూజల నోము పంట ||కృపా||

**6) సౌరాష్ట్రి - రూపక తాళమ్**

ఆదిత్య అమరేశ అజ త్రైలోక్య చూడామణి నమో నమః ||ఆది||
కాలాత్మ సర్వాత్మ వేదాత్మ విశ్వతోముఖుడవు నీవేరా
జన్మ మృత్యు జరావ్యాధి సంసార భయనాశక దివాకర నమో నమః ||ఆది||
ఉదయాన బ్రహ్మ స్వరూపాన మధ్యాహ్నాన మహేశ్వరుడవుగ
అస్తమయ కాలాన విష్ణురూపాన తనరు త్రయీమూర్తి నమో నమః ||ఆది||
కుక్షి రోగ నివారణము చేయు సూర్యమూర్తి జపాకుసుమ సంకాశ
శ్రీమహావిష్ణు తత్త్వ ప్రకాశ శ్రీహరిదాస మనోభీష్ట వరద నమో నమః ||ఆది||

**7) గౌళ - చాపు తాళమ్**

దధిశంఖ తుషారాభ క్షీరోద్భవ సంభవ శశివర పాహిమామ్ ||దధి||
ఇంపుగా వాసుదేవుని నయనముగ శివుని శిరో భూషణముగ
చెలువొందు శ్వేత వస్త్రధర చతుర్భుజ కేయూర మకుటోజ్జ్వల ||దధి||
క్షయాపస్మార కుష్ఠ్యాది తాప జ్వర నివారణ చేయు
సర్వ సంపత్కర చంద్రగ్రహమ ! శ్రీమహా విష్ణు తత్త్వమని
శ్రీహరిదాసులు సదా సేవించు శ్వేత మాల్యాంబర ధర ||దధి||

**8) ధన్యాసి - చాపు తాళమ్**

కుమార శక్తిహస్త మంగళప్రద ప్రణుతించేనురా ||కుమార||
మహా తేజస్సంపన్న భక్తవత్సల భూదేవి సుత
శ్రీమహావిష్ణు తత్త్వముగా తనరు మంగళ రూప ||కుమార||
ఋణబాధ విముక్తి చేయు కుజ గ్రహము
నీవని శ్రీహరిదాసులు నిరతము ప్రకీర్తించు
అంగారక నామధారి సురాసుర సంపూజిత ||కుమార||

**9) వసంత - ఆది తాళమ్**

పీతప్రభ చంద్రసుత సురాద్య బుధ మహా దేవ నమో నమః ||పీత||
నీ ఆశ్రయమే శరణ్యమటనే పీతాంబర ధర కిరీటి చతుర్భుజ ఆపస్మార

కుష్ఠ్యాది వ్యాధి బాధల అవిద్యాది సర్వ గ్రహ పీడల నివృత్తి చేయు దేవ ||పీత||
శ్రీహరిదాసులకు సర్వాభీష్ట ఫలప్రాప్తి నొసంగి శ్రీహరి పద భజన
తత్పరుల జేయు శ్రీమహావిష్ణు తత్త్వస్వరూప నమో నమః ||పీత||

**10) రంజని - చాపు తాళమ్**

సర్వ కార్య సిద్ధ్యర్థం ప్రణమామి గురుం సదా, అనరే ||సర్వ||
త్రిలోకాల సత్కీర్తి గొన్న త్రికాలజ్ఞ సుజ్ఞాన సురగురో
ఋగ్వేత్తాచిత్త గశ్చ ప్రజాపతి శ్రీమహావిష్ణు రూప నమో నమః ||సర్వ||
బ్రహ్మ పుత్రుండవు బ్రాహ్మణోత్తుండవు బ్రహ్మ విద్యలందు
నిష్ణాతుండవైన బృహస్పతి జగద్విఖ్యాతి గల సర్వ లక్షణ
సంజాత, సురేంద్ర వంద్యుడవు నీవేరా శ్రీహరిదాసార్చిత ||సర్వ||

**11) దేవామృతవర్షిణి - ఆది తాళమ్**

ఆధివ్యాధి హర భూరి విక్రమ పుణ్య దాయక పాహిమామ్ ||ఆధి||
వర్ష ప్రద హృషీకేశ క్లేశ నాశక శుక్లగ్రహమ శ్లాఘింతురు
నిన్నే హే చింతితార్థ ప్రదాయక భవపాశ హర ||ఆధి||
దివ్య తేజో నిభ శ్రీహరిదాస వంద్య జ్ఞానానంద యోగీశ్వర
శ్రీమహా విష్ణురూప యోగవిదాంవర పురుహూతాది సురనుత ||ఆధి||

**12) వాగధీశ్వరి - ఆది తాళమ్**

నిశ్చలాయ ఛాయాపుత్రాయ శర్వాయ శనైశ్వరాయ నమః ||నిశ్చ||
సర్వ విద్యా స్వరూపుడవగుటచే అవిద్యా నాశకుడవందురే
ఆయుష్య కారక కష్టౌఘ నాశక అశేష ధన వరద భానుపుత్ర ||నిశ్చ||
శ్రీహరిదాసులకు విశేషఫల ప్రదాయకుడవే హే నిరామయ
నిర్గుణాత్మక శ్రీమహావిష్ణు తత్త్వరూప పరమపావన పాహిమామ్ ||నిశ్చ||

**13) బహుదారి - రూపక తాళమ్**

ప్రణమామి సదారాహుం సర్పాకారం కిరీటినమ్ ||ప్రణ||
విషాన్న జనిత భీతి మనో రోగాది నివారక
సర్వ సంపత్కర అష్టమ గ్రహముగా అలరు హరే ||ప్రణ||
చతుర్భుజ చర్మ శూల ఖడ్గ వరాంగ గోమేధిక విభూషణ
శ్రీహరిదాస శుభ ప్రదాయక శ్రీమహా విష్ణురూప ||ప్రణ||

**14) అఠాణ - త్రిపుట తాళమ్**

రౌద్రం రౌద్రాత్మకం తం కేతుం ప్రణమామ్యహమ్ ||రౌద్రం||
వైడూర్యాభరణాదుల చెలగు కిరీటముతో శోభిల్లు కరాళ వదన
సర్వోపద్రవముల నివారించు నవమగ్రహమ విష్ణుస్వరూప పాహిమామ్ ||రౌద్రం||
ధూమ్రవర్ణ ధ్వజాకార ద్విభుజ చిత్రాంబర ధర చిత్రవర్ణ

శ్రీహరిదాసుల సర్వ దుఃఖవినాశక స్వరూప పాహిమామ్॥రౌద్రం॥

**15) హిందోళ - ఆది తాళమ్**

మఱి యితరము గలదే విశ్వము విష్ణువు నీవేరా॥మఱి॥
వినుత గుణశీల వినరాదా ఈ హరిదాసుని విన్నపాలు॥మఱి॥
అజ హరాదులకైన తరమా నీవు గీచిన గీతదాట
నీవాడించిన గద నే నాడేది నగధర శౌరి, నీ కన్న॥మఱి॥
నా భావనలోనే సదా నెలకొన్న వర కోదండ పాణి
నీవాడనే వెలితి సేయకురా, నీనామ రూపాలు వినా॥మఱి॥
ఏరాజపోషణమున్ననేమి ఇలలో, సత్సార్వభౌమ
నీ సన్నిధి కావలెనాయె, రామ నామ చింతన గాక॥మఱి॥

**16) బృందావనసారంగ - రూపక తాళమ్**

గోవర్ధన గిరిధర గోపికా లోల నిన్నే కొలిచెద॥గోవర్ధన॥
తపో యోగముచే ఉపాసింతురు కొందరు
చతుర్భుజునిగ నీల వర్ణునిగ శ్రీనివాసునిగ॥గోవర్ధన॥
సృక్స్రువాదులు, పూనిన యజ్ఞ మూర్తిగ యజింతురు
ఈ జగాన పరమ యోగులు వేదోక్త కర్మ యోగముచే॥గోవర్ధన॥
మనమారగ అర్చింతురు ఆగమోక్త విధాన నిను మఱి కొందరు
శంఖ చక్ర గదాధర వేణునాద వినోద తులసీదామ భూషణ యని॥గోవర్ధన॥
నుతింతురు సదా నాదోపాసకులు పురందర రామదాసన్నమయ్య
త్యాగరాజాది హరిదాసులు రామ కృష్ణ గోవింద నామ సంకీర్తనలతో॥గోవర్ధన॥

**17) ద్విజావంతి - చాపు తాళమ్**

పంచాత్మక స్వరూపుడవని వినుతించేరు విశ్వాన॥పంచా॥
బ్రహ్మ విష్ణు శివేశ్వర సదాశివ మూర్తి నామ భేదములచే॥పంచా॥
శుద్ధతత్త్వ మయుడవు విష్ణువని నుడివిరి గాదే సద్గురులు
సత్త్వగుణ లేశమై రజోగుణ శోభితుడవైన కమలోద్భవుడవు॥పంచా॥
నిత్యముక్తము నిర్వికారము నిరీహము నిర్ద్వంద్వము నీ రూపము
సత్త్వగుణ వంతుడవైయు తమోగుణ వికారముచే వెలుగు శివుడవే॥పంచా॥
ఓంకార ప్రణవనాద స్వరూప అద్వితీయ పర బ్రహ్మవు నీవే యని
మనసు నీ సర్వాంగాల నుంచి సంస్తుతించేరు శ్రీహరిదాసులు॥పంచా॥

**18) హరికాంభోజి - ఆది తాళమ్**

సాకారముతోనైన నిరాకారముతోనైన ఆరాధించేరు॥సాకార॥
రామాభిరామ శ్రీరామ జగదభిరామ సర్వ మంగళాకార॥సాకార॥
సర్వ శరీరాంతర్గత క్షేత్రజ్ఞుడవు నీవే గదరా

జగద్విలక్షణము నీ తత్త్వము నీ దివ్య స్వరూపము
పరమ గమ్యమైన అక్షర పరబ్రహ్మ అచింత్య రూప ||సాకార||
సర్వత్ర నిజ స్వరూప విరాజ మానము నీ విభూతి యోగము
వ్యక్తావ్యక్త జగద్కారణ హేతువు నీవటనే విశ్వేశ్వర
శ్రీహరిదాస సన్నిహితుడవు నీవేరా పరంధామ ||సాకార||

**19) ముఖారి - ఖండ చాపు తాళమ్**

నను మఱువ తగునటయా నా మేటి దైవమ ||నను||
నా పరమ పావన రామ పట్టాభిరామ ||నను||
చేతులారంగ శ్రీహరిని పూజింపని ఈ చేతులేల
దాశరథి చరితము వినని ఈ చెవులేల ||నను||
శ్రీకాంతుని కమనీయ శోభను కనని ఈ కనులేల
అవతారపురుషుని తెలియని ఈ జ్ఞానమేల ||నను||
మదన గోపాలుని స్మరింపని ఈ మనసేల
పతిత పావన రాముని వర్ణింపని ఈ పలుకులేల ||నను||

**20) సామ - రూపక తాళమ్**

నిరుపమ నీరజ నయన పట్టితి నీ పద నీరజముల ||నిరుపమ||
నీవే యుంటివి అన్ని భూతములందు ఆత్మ రూపాన, ఎందు జూచిన
నీ జగన్మోహన ద్యుతి గాక వేరొండు కలదా అతసీ కుసుమాభ శరీర ||నిరుపమ||
లేదు సంశయము ఈ హరిదాసుని మనమున, సర్వము విష్ణు
మయము, ఈశ పరమేశ ఈ విశ్వమంత నీ విభూతి యోగమని ||నిరుపమ||

**21) వీర వసంతం - ఆది తాళమ్**

శ్రీహరి! ప్రియమారగ నీనామ స్తుతి చాలదా ||శ్రీహరి||
సదా వందనీయము నీపద పంకజములు, సంసార తాప విధ్వంసిని
నీసేవా నిరతి, తల్లి తండ్రి గురువు దైవము నేస్తము నీవే నీరజ నిలయ ||శ్రీహరి||
వినుతింప చాలరు కదా బ్రహ్మాదులైన నీ చిద్విలాసాల
మహిత గుణ సంపదల శ్రీహరిదాసార్చిత శ్రీకర శివంకర ||శ్రీహరి||

**22) పంతువరాళి - ఆది తాళమ్**

ఎంతటి భాగ్యమో నారామ జననము ||ఎంతటి||
ఆనంద ధామమో నా ఇనకుల దైవము ||ఎంతటి||
చిఱుత ప్రాయమువాని చిరంజీవునీ
దరహాస నయనుని గన్న దశరథునిదీ ||ఎంతటి||
కైవల్య ధామునీ కమనీయ శోభునీ
వెనువెంట గొనిపో విశ్వామిత్రునిదీ ||ఎంతటి||

సౌమిత్రి భరత శత్రుఘ్ను సమేతునీ
అయోధ్యా పురీశుని జేపట్టిన జానకిదీ ||ఎంతటి||

**23) ఆరభి - ఆది తాళమ్**

చూతాము రారే నిఖిలేశ్వరునీ ||చూతాము||
వేదాద్రి వాసునీ వేంకటేశునీ ||చూతాము||
శృంగార ధామునీ శ్రీనివాసునీ
అలమేలు పతినీ ఆత్మా రామునీ ||చూతాము||
నీలమేఘ నిభునీ నీరజ నయనునీ
వాగధీశునీ వరద హస్తునీ
పావన చారితునీ పన్నగ శయనునీ
భాగ్యాధీశునీ భవభయ హరునీ ||చూతాము||
పరమ పురుషునీ పరంధామునీ
కౌసల్యాత్మజునీ కారుణ్యశీలునీ
కొలుపై యున్న ఈ కొండల దొర నీడ
పోదాము రారే వేంకటగిరికీ ||చూతాము||

**24) హుసేని - జంపె తాళమ్**

దాసుడను నేను శ్రీహరిదాసుడను నన్నేలుకో ||దాసుడను||
పిలచుట నావంతు పలుకుట నీవంతు గాదే
పలుమారు పిలిచినను పలుక వదేమిరా ||దాసుడను||
వరమడుగుట నావంతు వరమీయుట నీవంతు
వరమీయని వేలుపు నెందాక గొలిచేదిరా శ్రీకర ||దాసుడను||
పంతమేలరా కాపాడ రారా నాద హరే జగన్నాథ హరే
నాజీవాధార చక్రి నీపొంత లేని ఈ జన్మమేలరా ||దాసుడను||

**25) బిలహరి - రూపక తాళమ్**

తవ చరణం శరణం భవ హరణం సదాతవపద దాసోహమ్ ||తవ||
తవ దాసోహం పాహి ముకుంద పాహి ||తవ||
గోవింద నామ సంకీర్తనం అప్రమేయ వరదమ్
మమ హృదయే సదా తవ దివ్య విభూతి యోగమ్ ||తవ||
ఆది మధ్యాంత రహితం విశ్వమోహన రూపమ్
సదా కాంక్షితం తవ సన్నిధి సేవా సౌభాగ్యమ్ ||తవ||
పీతాంబర పరిధాన నారద గాన లోల పాహిమామ్
శ్రీహరిదాసార్చిత శ్రీ సచ్చిదానంద స్వరూప ||తవ||

**26) తోడి - జంపె తాళమ్**

నను పాలింప సరగున రారా రామ రఘురామ ||నను||
తామసము చేయు సమయమిది కాదురా స్వామి ||నను||
నీరూపు జూడ నోచుకోని నాజాడ తెలిసి
ముద్దు ముద్దుగాను ముచ్చటైన సొంపుతో ||నను||
నా ఇంగితము విన రారా వర కోదండ పాణి
నీపదములే గతి యని కనుగొంటిని ఇక ||నను||
శ్రీహరిదాసుడనైన నేనేమని పొగడుదు, నేనెంతని
వర్ణింతు నిను ఓ జగదభిరామ కరుణించరా ||నను||

**27) ఆనందభైరవి - మిశ్రచాపు తాళమ్**

రంగ రంగ శ్రీరంగ రంగ కావేటి రంగ ||రంగ||
సన్నుతాంగ సారంగ రారా మా ఇంటి దాకా ||రంగ||
వంది మాగధ స్తోత్రాలు కావలెనా నిరాడంబర
హరి నామోచ్చారణము ఒకటి చాలదా ||రంగ||
మరకత మాణిక్యాలు కావలెనా శ్రీనివాస
పత్ర పుష్ప ఫలోదకాలు చాలవా స్వామి ||రంగ|
ఇహ పర లోక తారతమ్యములు ఎంచ వలెనా నిర్వికార
స్వర రాగ రంజితమౌ పూలంగి సేవ చేకొన రారా ||రంగ||

**28) మోహన - రూపక తాళమ్**

ముకుంద మాధవ మురళీ గాన లోల ||ముకుంద||
నను పాలింపరా నాదు దైవమ ||ముకుంద||
అహల్యా శాప విమోచన మొనర్చిన
అగణిత గుణధామ అజిత పరాక్రమ
సామ గాన లోల సమయమిదేరా ||ముకుంద||
కరుణింప రావయ్యా కరుణాలవాల
మంగళాలయ మహనీయ మూర్తే
ఆదరింపు మిదే ఆనంద ధామ ||ముకుంద||

**29) దేవగాంధారి - చాపు తాళమ్**

కొలువగరారే శ్రీహరిని సలలిత మధుర భాషణుని ||కొలువ||
లోకాభిరాముని శ్రీరాముని సర్వజగదాధారుని ||కొలువ||
కలి కల్మష సంకలిత మనో చాపల్యముచే చెడవలదు,
సత్య జ్ఞానానంద సర్వాత్మ సాంగత్యముకై జనులారా ||కొలువ||
ఎంత నేర్చిన నేమి ఎందాక చదివిన నేమి, ఫలము శూన్యమే
చదువుల మర్మమగు పరబ్రహ్మ తత్త్వ మెఱుగుటకై ||కొలువ|

సస్య శ్యామల శోభితావని వీడి మృగ తృష్ణ నాశింప వలదు,
సంకటాల బాపు శ్రీహరిదాస సన్నిహితుని దివ్య చరణాలు ||కొలువ||

**30) అఠాణ - ఆది తాళమ్**

మ్రొక్కతగిన వాడవు నీవేరా మోక్షదాయకుడవు నీవేరా ||మ్రొక్క||
రఘుకులాంబుధిసోమ మహిత గుణధామ మనవాలకించరా ||మ్రొక్క||
"రా" అను అక్షరముచే పాపములు తొలగునట గదరా రామ
"మా" అని నంతనే భవబంధచయము హరియించునటనే ||మ్రొక్క||
రామ నామామృతము మధురాతి మధురము గదరా రామ
రామహరే అని తలచిన జన్మ రహిత మగునట భళి భళీ ||మ్రొక్క||
రామ నామ తారకమంత్ర మహిమను కనుగొంటినిరా రామ
బంటురీతి గొలిచే శ్రీహరి చరణ దాసుని కరుణించ రారా ||మ్రొక్క||

**31) కేదారగౌళ - రూపక తాళమ్**

అంతట నీవై వెలుగొందు నా స్వామి ||అంతటా||
ఏతావున నిలిచేదిరా నిను జేరనూ ||అంతటా||
పొంగుగా పాంచాలిని చేర దీసిన నినూ
ఏమని పొగడుదురా మాన రక్షక మాం పాహి ||అంతటా||
నిరూపు జూడ అది యేమి వైష్ణవ మాయయో
ఆత్మవు నీవే పరమాత్మవు నీవే ఎందని వెదికేదిరా ||అంతటా||
సదా సన్నుతి జేసేనురా విరాట్స్వరూప
సర్వాంతర్యామివై బలి దర్ప మణచితివి గాదే ||అంతటా||

**32) శుభపంతువరాళి - చాపు తాళమ్**

పలుక వదేమిరా నటనల నల్లనయ్య ||పలుక||
నీవు పలికిన భవతాప హరమగునట ||పలుక||
చెలువుగ ఉప్పొంగు శ్రీవల్లభ శ్రీవిభావన
నా కలిమిలేమి తనమేమి తెలియునయ్య ||పలుక||
పలుకు తేనియ లొలుకు నీముద్దు మోము జూప
కలికి కనుసైగ కావలె నేమిరా లావణ్య రామ ||పలుక|
తొలి నా జన్మ ఫలమేమో కరుణింప రారా రామ
చాలునయ్య నీనటనలు ఈ హరిదాసునిపై ||పలుక||

**33) కర్ణరంజని - ఆది తాళమ్**

మంజుల మృదంగ తాళములచె రంజిల్లు నట కర్ణాటకమై ||మంజుల||
సప్త స్వర రాగ సునాదముచే శోభిల్లు నట శ్రీహరి నామము ||మంజుల||
బీజాక్షర ద్యుతి సంకాశము మంగళ ప్రదము విన సొంపైన

శ్రీహరి నామ స్మరణము భవభయ హరమట భజింప రారే ||మంజుల||
శ్రీహరిదాసులకు నత్యంత ప్రీతికరమగు వంశీకృష్ణ గానామృతము
జగదానందకరము అక్షయ వరప్రదము ఆనందామృత ధామము
శ్రీహరి ధ్యానము సర్వ సంపత్కరమని అరయరో భజనపరులారా ||మంజుల||

**34) కల్యాణి - ఏక తాళమ్**

భజరే మానస భజ నారాయణం భజ నారాయణమ్ ||భజరే||
శ్రీమన్నారాయణం సత్య నారాయణం హరి నారాయణమ్ ||భజరే||
అనేక సహస్ర నామాఖ్యం అనంత నామధరం
ఉనికికి "కృషి" ధాతువు సచ్చిదానంద స్వరూప బోధమ్ ||భజరే||
"ణ" కారం జన్మ తారకం సర్వపాప హరణమ్
కృష్ణ నామాఖ్యం అప్రమేయం రామ నారాయణమ్ ||భజరే||

**35) బౌళి - ఆది తాళమ్**

నారాయణ నారాయణ అనరారే ||నారా||
హరి నారాయణ హరి నారాయణ హరి హరి అనరారే ||నారా||
పతిత పావనునీ పంకజ నాభునీ
మధుసూదనునీ మంజుల మూర్తినీ ||నారా||
జగన్నాయకునీ జన రంజనునీ
భద్రాద్రి వాసునీ భవ్యాతీతునీ ||నారా||
గీత గోవిందునీ ఘన నీరద శ్యామునీ
నవనీత చోరునీ నటనల నమరునీ ||నారా||

**36) శుద్ధధన్యాసి - ఆది తాళమ్**

వందే శ్రీసత్య నారాయణం వందే పర్తిపురీశమ్ ||వందే||
పాహిమాం జగదోద్ధారక పాహిమాం లీలా మానుష వేష ||వందే||
దీనబంధో పాహి మహేశ పాహి పాహి నారాయణ
వేణుగాన వినోద పాహిమాం పాహి కారుణ్య సింధో ||వందే||
భవతారక నామం సత్య నారాయణం సచ్చిదానందమ్
మానస భజరే భజ నారాయణం భజ నారాయణం హరే ||వందే||
మమ హృదయే తవ నామం శ్రీసత్య నారాయణమ్
శ్రీలక్ష్మీ నారాయణం సదా తవ పద భజనం శుభప్రదమ్ ||వందే||

**37) శహన - ఖండ చాపు తాళమ్**

గీతార్థ జ్ఞానము తెలియగ రారే జనులారా ||గీతార్థ||
నాతారక రాముని సేవింప రారే చెలులారా ||గీతార్థ||
గంగి గోవు పాలు సుంతైన చాలదా

నామదన గోపాలుని పొంత ఇంతైన చాలదా ||గీతార్థ||
నీ తత్త్వ మెఱుగ తరమగునటే ఇల
అజ రుద్రాదులకైన, నీమాయ జూడ ||గీతార్థ||
సొంపుగా సిరి జేపట్టిన నీ సరి ఎవరురా
జయ కోదండ రామ పరమ పావన రామ ||గీతార్థ||

**38) మంగళకైశిక - ఆది తాళమ్**

నీల గగన ఘన శ్యామాంగ శ్రీకృష్ణ పరబ్రహ్మ వందనములు నీకు ||నీల||
శుద్ధ జ్ఞానానంద దేవ నిత్యానంద సందోహ యోగి హృద్యాన గమ్య
నీపద భజనే సత్సంగీత సారము మంజుల శ్రుతి రంజకమురా శ్రీశ ||నీల||
మెఱయు ఇంద్ర నీల దర్పణము నీ శరీరాభము, అవ్యక్తము నీవిష్ణు తత్త్వము
మయాతీత స్వరూప సనకాది మునిబృంద సేవిత కైవల్య ధామ ||నీల||
రంజిల్లు శ్రీవత్స రమ్య, తరళిత శ్రీహారముతో శోభిల్లు జగన్మోహన
చెలువగు కౌస్తుభ రత్న రాగముచే రాజిల్లు శ్రీకర శ్రీహరిదాస వినుత ||నీల||

**39) యదుకుల కాంభోజి - రూపక తాళమ్**

హరే హరే శ్రీహరే యని పొగడ రాదటే ఓ మనసా ||హరే||
చిన్నారి పొన్నారి చిన్ని కన్నయ్య అనుచు
ముద్దు సేయు యశోద పూజా ఫలము ఏ నాటిదో ||హరే||
ఓ నాయన మా నాయన మా ముద్దురంగ అంటు
మురియు వకుళ నోచిన నోము పంట ఏ నాటిదో ||హరే||
ఏమయ్య కృష్ణయ్య చెలికాడ రావయ్య యని
పలుమారు పలువరించు నరుని పూజ ఫలము ఏనాటిదో ||హరే||
ఓ రామ జయరామ ఓంకార రామ అనుచు నుతించు
వినుత త్యాగరాజాది హరిదాసుల సేవ లేపాటివో ||హరే||

**40) ఆందోళిక - ఆది తాళమ్**

ఇంఅత కన్నా కావలసిన దేమిరా జగదానంద కారక ||ఇంత||
ఇంతని చెప్ప జాలుదునా నీనామ స్మరణ మహిమ,
తొలుగు నటనే జన్మ సంసార బంధములు,
చాలదా శ్రీహరి నీరూప గుణ సంకీర్తనము ||ఇంత||
కలడందురు ఎందు వెదికినను, ఎందు జూచిన అందే కనబడు వాడవు
మనసు నిలిపి ఏ తావున తలచిన ఆ తావుననే ప్రభవించు విష్ణువందురు ||ఇంత||
నీనామ స్మరణ శ్రవణ సంకీర్తన మహిమను తెలిసి
ఈ శ్రీహరిదాసుడు నీ అడుగులకు మడుగు లొత్తును ||ఇంత||

**41) రీతిగౌళ - ఆది తాళమ్**

గానము చేయరే మమత బంధన యుత పాప విదూరుని ||గాన||
అర్చన ధ్యాన స్తుతి నమస్కృతి యజ్ఞములచే సేవింపరే
అనంత పద్మనాభుని పరంధాముని భవతాప నాశనముకై ||గాన||
పరాత్పరుడతడే ఈ చరాచర ప్రపంచమునకు, పరేశుడు
పరమ పురుషోత్తముడు శ్రీహరిదాస తోషణుడు, విశ్వమేలే
పరమాత్ముని దివ్య విభూతిని సతతోత్థితులై సదా సద్భక్తితో ||గాన||

**42) శ్రీరంజని - ఆది తాళమ్**

జయ గోవింద హరే జయ గోవింద హరే యని పొగడంగ రారే ||జయ||
ఆద్యంతములు లేని సర్వేశ్వరుండే హరి యనువాడు
విశ్వాధిపతి సకల శోకతాపముల హరించువాడు అతనిని ||జయ||
ఎవ్వనిచే జనించు ఈ విశ్వ మెవ్వని లోపల పొందుగ
ఒదిగి యుండునో ఆతడే శ్రీహరి అని తెలిసి కుదురుగ ||జయ||

**43) బలహంస - త్రిపుట తాళమ్**

పరమ భాగవతులు పలికిన పరతత్త్వమే బ్రహ్మ తత్త్వము ||పరమ||
సర్వ ధర్మ సారమదే, ఓంకారనాద స్వరూపం అచ్యుతమ్ ||పరమ||
వేదమయుడైన విష్ణువే లోకోత్తర లావణ్యుడు, సకల లోకాలకు
లోకాధిపతులకు సకల లోక నివాసులకు, ఆలోకాన్ని ప్రసాదించు,
శ్రీహరిదాసుల ఆపద్బాంధవుడు ఆ జగన్నాథుని ఆరాధించరే ||పరమ||

**44) ధన్యాసి - త్రిపుట తాళమ్**

యదువంశ కులతిలక నీకన్న దిక్కెవరురా దివ్యధామ ||యదు||
పాంచ భౌతిక స్థావరమైన ఈజీవుని మనోక్లేశము బాపు
పరబ్రహ్మ తత్త్వ ప్రకాశ, సుజ్ఞానజ్యోతిర్మయుడవే ||యదు||
విశ్వమోహనాకార పరమ యోగి హృద్ధ్యాన స్థావరము నీవే
ప్రణవనాద స్వరూపుడవు నీవే సర్వమయము నీవేరా సదానంద ||యదు||
ఘోర పాప విదూర రారా రమ్య గుణధామ ప్రశాంతిధామ
ఈ శ్రీహరిదాసుని కరుణింప రారా చలమేలరా వేగ రారా ||యదు||

**45) నారాయణగౌళ - జంపె తాళమ్**

హరిని కొలువుడీ శ్రీహరిని కొలువుడీ ||హరి||
రాగ తాళ గతుల శ్రీహరిని స్తుతించుడీ ||హరి|
కరి వరదుని ఒకపరి తిలకించి నంతనే
బరువైన నరజన్మము తరించు నటనే ||హరి||
మురళీధరుని ఒకమారు సేవించిననే
నరునికి ఇల మోక్షము దొఱకు నటనే ||హరి||

మురహరిని పరిపరి విధముల పొగడిన
శ్రీహరిదాసుని తాపత్రయము అణగు నటనే ||హరి||

**46) ఆభేరి - ఆది తాళమ్**

గోచరించు గోవిందుడ వందురే గొల్లెతలు ||గోచ||
ఏ రూపములో భావించిన ఆ రూపములోనే ||గోచ||
పావనమగునట నిక్కమీ జీవుని బాహ్యాభ్యంతరాలు
కమలేశ కేశవ నిను భక్తిప్రపత్తులతో పూజించిననే ||గోచ||
స్మరించిననే అలౌకికమైన తేజస్సు అసాధారణ
ధ్యాననిరతి లభించుట తథ్యము, శ్రీహరిదాసేశ
సర్వ ధర్మములకు నిధానము గదర ధర్మేంద్ర ||గోచ||

**47) ఆహిరిభైరవి - చాపు తాళమ్**

నీవే సమస్త తేజస్సులకు తేజస్సు తపస్సులకు తపస్సు ||నీవే||
పవిత్రతకు ప్రమాణము నీవేగ, మంగళాలయ మహనీయ ||నీవే||
పునర్జన్మ రహితమైన కైవల్య ధామ అచ్యుతుడవని అర్చింపబడు
శ్రీమహా విష్ణువని శ్రీహరిదాసులు సదా కాంక్షించు పరమ గతివి ||నీవే||

**48) శంకరాభరణం - రూపక తాళమ్**

నీవేరా పరమ దైవము పవిత్రుడవు పతితపావనుడవు ||నీవే||
కల్యాణధామ సకల శుభప్రదాత పరంధాత
ఆదిపురుష అనాదినిధన అక్షర పరబ్రహ్మ ||నీవే||
ఉద్భవించినదట తొలుత ఈ విశ్వము నీవలననే, ఓ పరమేశ
లీనమగును తుదకు నీయందే ఈ మహాజగత్తంత, జగద్పతివై
శోభిల్లు శ్రీహరిదాస తోషక సర్వ జగద్పోషక జగద్బోధకుడవే ||నీవే||

**49) నాట - చాపు తాళమ్**

ఏ రూపాన ఊహా గానము చేసిన ఏ నామాన కీర్తించిన ||ఏ రూపాన||
అగుపించేది ఒకే తత్త్వము అదియే విశ్వతత్త్వము విష్ణుతత్త్వము ||ఏ రూపాన||
శబ్ద స్పర్శ రూప రస గంధాదులలో ప్రవేశించిన
పరబ్రహ్మ తత్త్వము విశ్వ వ్యాప్తము,
ఇందు కలడందు లేడను సందేహమేల
అందే విశ్వము అందే సర్వస్వము ఎంచ ||ఏ రూపాన||
లింగ భేదము లేదీ విశ్వాత్మకు, చరాచర
జగత్తులో సంచరించు హరియే అన్నిటినీ
స్పందించు పరాత్పరుడు విశ్వ రూపుడే
శ్రీమహా విష్ణువు, శ్రీహరిదాసుల ధ్యేయము ||ఏ రూపాన||

**50) దర్బార్ - ఏక తాళమ్**

జయతు జయతు నారాయణ గోవింద ||జయతు||

జయతు జయతు ముచికుంద వరద ||జయతు||

నీ యడుగులకు మడుగు లొత్తుటయేగ, నే చేయు వినుతి

నాదు దైవమ, కైవల్య ధాముడవని నీ శరణు జొచ్చితిరా ||జయతు||

మ్రొక్కెద నీ పాదారవిందములకే అవనత శీర్ష వదనుడనై

ప్రసాదించరా సద్గతి శ్రీహరిదాస పూజిత సుచరిత ||జయతు||

**51) గౌళిపంతు - రూపక తాళమ్**

కరుణానిధి కృష్ణ కారుణ్య సింధో శరణు శరణంటినే ||కరుణా||

నే కోరితినా ఐహిక సౌఖ్యాల, బాపుమంటినా శీతోష్ణ

సుఖదుఃఖ ద్వంద్వాల, భవ బంధ రహితుని చేయమంటినా ||కరుణా||

ఉద్యాన వాహ్యాళులందు రమ్య కుటీరాలందు క్రీడించ

కోరితినా, నా జీవితేచ్ఛ నిను కనుటంటినే, సదా నీ నామ

సంకీర్తనమే పరమ సౌభాగ్యమంటినే ఓ హరిదాస శరణ్య ||కరుణా||

**52) మణిరంగు - చాపు తాళమ్**

అనుభవింపక తప్పదు గద పురాకృత జన్మ ఫలముల ||అనుభ||

శ్రీహరే నీపద చరణాలే శరణమంటినే శ్రీహరిదాసావన ||అనుభ||

హే మురళీ గాన వినోద నాద శరీర పరాత్పర

సదయ హృదయ దయానిధే నన్నేలుకోరా ||అనుభ||

ఇంచుకైన ఆసక్తి లేదు చతుర్విధ పురుషార్థాలందు

అంతకన్న లేదాశ కామాది భోగాలందు, నీ చిత్తము

కరిగితే నిర్మల భక్తి కలుగు నటనే నీ దాసునికి ||అనుభ||

**53) ఖరహరప్రియ - ఆది తాళమ్**

నారదాది మునిబృంద వంద్య నంద నందన నయనారవింద ||నారదా||

సదా తవ నామ స్మరణం ధన్యోపాయం హే బృందావనానంది ||నారదా||

అంటిన చాలునే శారద నీరద సదృశమైన నీ పాదారవిందాలు

హరించు నటనే జన్మ జన్మాంతరాల కూడపెట్టిన పాపాలు ||నారదా||

హరాది సురవందిత సుజన పాలక నీ దాసుడ శ్రీహరిదాసుడ

చాలు నటనే నను కడతేర్చు నీ కరుణా కటాక్షము ఈజన్మకు ||నారదా||

**54) కన్నడగౌళ - ఆది తాళమ్**

ఈ భగ్న జీవుని శ్రీహరిదాసుని చేరదీయు దీనశరణ్య ||ఈ భగ్న|

ఉండునది సంసారమున, ఊసర క్షేత్రమది అపరిమిత

దుఃఖ దాయకము, నీ నెఱవో నిరంతర జ్ఞానమనెడి

సంపూర్ణ సాగరము సర్వ సంపత్కర మందురు గాదె||ఈ భగ్న||
క్షుత్పిపాసా బాధితుడనైన, నీపద దాసునికి అమృత స్వరూపము
సుమనోహరము సుజ్ఞాన ప్రసాదమైన శ్రీహరే నీ నామ జపమే
నే చేయుదు నిరతము నీ అనుగ్రహ ప్రాప్తికై, ఓ చిద్రూప వరద||ఈ భగ్న||

**55) లలిత - చాపు తాళమ్**

నీ పాదారవిందాల పట్టితిరా రామ మనోభిరామ పావన రామ||నీ పాదా||
మమత బంధన యుత దుస్తర సంసారార్ణవము దాట గతి నీవే గద
కలి కల్మష విదూర ఈ తనువు పులకరింప అవనత వదనుడనై||నీ పాదా||
అంజలి ఘటించిన నీ దాసుడ శ్రీహరిదాసుడ, మది నిరతము
తలచు వాడనే, నీతత్త్వ మరయ యింద్రియ మనముల నిగ్రహించరా||నీ పాదా||

**56) దేశి - ఆది తాళమ్**

నా మనసు లగ్నమైన చాలదా నీ చరణ ద్వయమందు||నా మనసు||
సకల వేద పురాణేతిహాసాలకు నెఱవై యున్న శ్రీనిధి
నిధిరవ్యయ నిరుపమ, నీరజనాభ శ్రీహరిదాసార్చిత||నా మనసు||
నీ అండదండ లుండవలె, తెలిసిన నేమి వేద వేదాంగాలు,
ప్రవేశమున్న నేమి ప్రముఖ సంగీత సారస్వతాలందు||నామనసు|

**57) బిలహరి - త్రిపుట తాళమ్**

జన్మ తరించునా శ్రీహరి నీ సన్నిధి సేవాభాగ్యము దొఱకనిదే||జన్మ||
ఉన్న నేమి సుందర శరీరము, కలిగిన నేమి రూపసి యగు భార్య,
పేరు గొప్పలు కాసులున్న నేమి, సద్గురువైన నీ శిష్యత్వము వినా||జన్మ||
తెలియ నోచుకొన వలెనయ్య నీ ప్రాభవ విభవ సంపదల
ఓ కావేటి రంగ శ్రీరంగ సారంగ శ్రీహరి దాసాంతరంగ||జన్మ||

**58) మాయామాళవగౌళ - ఆది తాళమ్**

చిత్తమందు నీవు నిలిచిన నా జన్మ తరించును గదరా||చిత్త||
ఎంతటివైన నేమి దేశ దేశాల గడించిన సన్మానాలు కీర్తి ప్రతిష్ఠలు
ప్రముఖ పదవు లెంతటివైన నేమి సదాచార సంపన్నుడనైన నేమి||చిత్త||
హే ప్రభో జరుగునా ఈ హరిదాసునికి నిత్య జీవనోపాధి, స్థిత ప్రజ్ఞుడనై
నీపూజ చేయనిదే, సర్వ మంగళ దాయక సద్గుణ సాంద్ర రామచంద్ర||చిత్త||

**59) హిందోళ - చాపు తాళమ్**

భవహర పరాత్పర శ్రీకర నమో నమ||భవ||
నీ చరణములే మోక్ష దాయక మందురే హే అవినాశ
స్వయంప్రకాశ, భేద భావ రహిత పరంధామ||భవ||
భోగ యోగాలందు ఇచ్ఛ లేనప్పటికీ,

కలుగును సద్గతి నీ పదములు పట్టినంతనే,
నిజమిది యని నుడివిరి గదరా శ్రీహరిదాసులు॥భవ॥

**60) శివరంజని - రూపక తాళమ్**

నను పరిపాలింప రారా దేవ శ్రీవాసుదేవ వరద॥నను॥
అనంతము దేశ కాలాదులచే పరిచ్ఛిత్తి లేని నిధిరవ్యయ
నిష్కల బ్రహ్మమైన ఓంకార ప్రణవనాద స్వరూపుడవే॥నను॥
ప్రత్యక్ష ప్రమాణాలచే ఇదమిత్థమని ఊహింప
శక్యము కాని అవ్యక్త స్వరూప హరిదాస హృద్వసన॥నను॥

**61) ఖమాచ్ - రూపక తాళమ్**

ఆ హరిదాస సన్నిహితునితో నా ప్రసక్తి చేయవే॥ఆ హరి॥
నెఱనీదు పదములే పట్టితినమ్మ మాత మహేశ్వరి॥ఆ హరి॥
నాదబిందు కళల రూపమై దశ నాదాలచే రంజిల్లు వేణుగాన
మూర్తియట వేదవిదుడు సుఖదుఃఖాది ద్వంద్వాతీతుడైన॥ఆహరి॥

**62) శ్రుతిరంజని - చాపు తాళమ్**

నామజపమే నీ నామ గుణ సంకీర్తనమే నా జీవాధారము॥నామ॥
సకల మంత్ర రాజమగు వషట్కారము నీవుగా విరాజిల్లేవు॥నామ॥
అక్షర పరబ్రహ్మ స్వరూప విభవాల వెలుగొందు
హరిదాస హృదయ సదయ వినరాదయ్యా నా వినతి॥నామ॥

**63) జగన్మోహిని - చాపు తాళమ్**

నీ పొందు కోరితిరా రామ నమ్మి చెడిన వారు లేరురా॥నీ॥
మనయింద్రియాలకు అనూహ్యమైన సర్వాంతర్యామి॥నీ॥
సదా సన్నిహితుడవయ్యా నీచరణ దాసులకు, అవ్యక్తమూర్తివే
ఆశ్చర్యాద్భుతాల కలుగ జేయు అఖండ రూప అవినాశ శ్రీశ॥నీ॥
ఆనందరస పరిపూర్ణ అనాది పురుష నీవే దైవము దిక్కు నాకు
ప్రశాంతి నిలయమ శ్రీహరిదాస కైవల్య నిలయ శ్రీనిలయ॥నీ॥

**64) నవరోజ్ - త్రిపుట తాళమ్**

శోభిల్లు సదానంద స్వరూప శ్రీహరిదాస శుభప్రద॥శోభిల్లు॥
భక్తిముక్తిదాయకము సర్వ పాప హరము
నీపద పంకజములు శిరోధార్యము లందురే॥శోభిల్లు॥
సర్వ వ్యాప్తమై నిర్మల నిశ్చలాకాశము వలె,
సర్వాత్మ భావముచే నొప్పు కైవల్య స్వరూప॥శోభిల్లు॥

**65) సారంగ - ఆది తాళమ్**

ఏకో నారాయణ యను సత్కీర్తి గల శ్రీహరిదాసార్చిత॥ఏకో॥

ముముక్షువులచే పొందదగిన పరమాత్మ తత్త్వము
నీకడనే దొఱకునురా పరమ పురుష భవ భంజన||ఏకో||
జన్మ రహితమైన నిశ్చల పరబ్రహ్మ తత్త్వముచే తనరుచు
బృహత్తేజః పుంజముతో సర్వత్ర ప్రత్యక్షమగు జగద్రక్షక||ఏకో||

**66) సావేరి - ఆది తాళమ్**

చిత్త శుద్ధి కలిగించే నీ దయ మాత్రమే చాలునురా రామ||చిత్త||
త్రిత్ర్యేక కూట నివాస ప్రఖ్యాతి గొన్న శ్రీహరి జగన్నివాస
ఈ జగత్తంత సుప్రకాశింప జేయుజ్యోతిర్మయ శోభిల్లు||చిత్త||
సత్య జ్ఞానానంద స్వరూపము నీవే సద్బుద్ధికి సాక్షి స్వరూప
సాక్షి భావనారాయణ అక్షర పరబ్రహ్మ శ్రీహరిదాస పూజిత||చిత్త|

**67) కేదార - చాపు తాళమ్**

సత్య ప్రమాణమైన సత్య జ్ఞానానంద సద్గురుడవేరా||సత్య||
నిత్యము శుద్ధమై జితేంద్రియులైన శ్రీహరిదాసులకు||సత్య||
నిర్మలాకార నిర్వికారి నిరంజన నిత్య ముక్తుడవే నీవు
మనసు నిలిపి పూజింపని ఈ జన్మమేల ఓ జగద్విలక్షణ||సత్య||
పంచ ముద్రలు లక్ష్యము సుదృష్టి భావములచే గమ్యము,
నీ పరతత్త్వము జ్ఞానోదయ దాయకమురా ఓ సత్య సంధ||సత్య||

**68) కాపీ - ఆది తాళమ్**

సుఖదుఃఖ ద్వంద్వాతీత హే సద్గురో శ్రీహరిదాస హృన్నివాస||సుఖ||
జ్ఞానేంద్రియ కర్మేంద్రియాలు స్థూల సూక్ష్మ కారణ శరీరాలు
మనసు బుద్ధి చిత్త్యహంకారాలకు విలక్షణమైన సర్వాంతర్యామి||సుఖ||
అరిషడ్వర్గాలు పంచ భూతాలు పంచ ప్రాణాలు శబ్ద స్పర్శ రూప
రస గంధాలకు విలక్షణమై విభిన్న రూపాల విరాజిల్లు విరాడ్రూప||సుఖ||

**69) మోహన కల్యాణి - ఆది తాళమ్**

పుట్టుట చచ్చుటలు లేని చోటు నీచోటని తెలిసితినయ్య||పుట్టుట||
స్వయంప్రభవ శ్రేయోదాయక శ్రీహరిదాస నుతుడవట||పుట్టుట||
లయ కారణ హేతువు నీవేరా సమస్త జన్మ కర్మ వాసనలకు,
జన్మ కర్మ నివారకమైన అభూతుడ వనబడు హరివట||పుట్టుట||
నామ రూప వివర్జితుడవయ్యు, ఉపాధులచే బహు రూపిగ భాసిల్లు
అవిచ్ఛిన్న అక్షయ పరబ్రహ్మవు ప్రణవనాద రూపుడవు నీవట||పుట్టుట||

**70) నాదనామక్రియ - జంపె తాళమ్**

ఏమి చేతురా రామ నేనేమి చేతురా సాకేతరామ||ఏమి||
కోరికోరి కొలిచిన దైవము నీవంటిని గదరా రామ

పరిపరి విధాల పలుకరించినా పలుక వేమిరా రామ ||ఏమి||
మఱి మఱి మనసార వేడితి నిన్నే, మా యింటి దైవమంటినే
దరిచేరి ఈ హరిదాసుని పొంకముగా పరిపాలించ వేమిరా ||ఏమి||

**71) కాంభోజి - ఆది తాళమ్**

నిగమాగమ సార యోగిహృద్యాన గమ్య పరమ గమ్య ||నిగమాగ||
నిత్య దివ్య తేజోప్రకాశ మాయా నిర్మిత నానా రూపాల
విలసిల్లు విశ్వంభర, విశ్వస్వరూప తవ పద దాసోహమ్ ||నిగమాగ||
ప్రభువు నీవేరా ఈ విశ్వమును భద్రముగ నేలు విశ్వనాథ
శ్రీహరిదాస వినుత విజ్ఞాన ప్రద తవ పద దాసోహమ్ ||నిగమాగ||

**72) దేశి - త్రిపుట తాళమ్**

నంద నందన ఆనంద సదన హరి ముకుంద నయనారవింద ||నంద||
ఆనందమదే కనులుండిన కనవలె కమనీయ గాత్రుని
అందచందా లొలుకు నఖశిఖ పర్యంతము మహదానందమదే ||నంద||
చిదానందమదే జగదానందము కరములుండిన సంపూజింప వలె
కరములుజోడించి, శ్రీహరిదాస వంద్యుని చిన్మయానందుని ||నంద||
బ్రహ్మానందమదే పరమానందము వీనులుండిన వినవలె
విశ్రుత మతితో, వినుత గుణశీలుని విశుద్ధ చరితమంత ||నంద||

**73) వసంత - చాపు తాళమ్**

ఏలువాడవు నీవని నన్నేలువాడవు నీవని ||ఏలు||
నిన్నే కొలిచెదరా దేవదేవ వేదవేద్య ||ఏలు||
కొలిచి చెడినవారు లేరని విన్నాను గదరా
నాడు గజేంద్రుని గాచిన ఘనుడవని వింటినే ||ఏలు||
పిలిచిన పలికే దైవము నీవని నీ విఖ్యాతిని వింటి
పాంచాలిని ఆదుకొన్న అనాథ నాథుడవని వింటినే ||ఏలు||
మెచ్చిన మేటి దైవము నీవని నీగరిమ మఱి మఱి వింటి
త్యాగరాజాది హరిదాసులు కోరి కొలిచే దైవమంటినే ||ఏలు||

**74) మార్గహిందోళ - ఆది తాళమ్**

శ్రీవేంకట నివాస శ్రీనివాస, నీ సరి దైవ మెవరురా ||శ్రీవేంక||
ముక్తుడవు నీవే మమత బంధమను మాయ నుండి
ముక్తినిచ్చు సత్య ధర్మ స్వరూపుడవే హే శ్రీవిభావన ||శివేంక||
సుకృతవంతులు శ్రీహరిదాసులు ధన్యులైరి గాదే
ఉల్లములలర నీగుణ గాన సంకీర్తనము చేసేరురా ||శ్రీవేంక||

**75) అసావేరి - ఆది తాళమ్**

నిరవధికానంద అనంత నామాఖ్య పాహిమాం పాహి ప్రభో ||నిరవధి||
భజరే నారాయణం మానస భజరే శ్రీసత్య నారాయణం శ్రీదమ్ ||నిరవధి||
హిరణ్యగర్భునకు వేద జ్ఞానము నీసంకల్ప మాత్రాన ప్రసాదించిన
సృష్టి స్థితి లయకారక భూతాత్మ భూత భావన శ్రీహరిదాస వరద ||నిరవధి||

**76) సౌరాష్ట్ర - త్రిపుట తాళమ్**

మనో బుద్ధ్యాత్మలతో అనిశము హరిదాసులు యజించేరురా ||మనో||
పరమానందమదే ఆనంద ధామము నీవే యనుచు స్మరించేరు ||మనో||
నీయందే త్రిగుణమయ జాగ్రత్స్వప్న రూప సృష్టి మిథ్యైనను
అధిష్ఠాన సత్తచే సత్య ప్రతీతమగును గదరా శ్రీకర శ్రీమాన్ ||మనో||

**77) అమీర్కల్యాణి - త్రిపుట తాళమ్**

పలుక వేమిరా రామ నాపై అలుగ వలెనా ||పలుక||
పలుక ముత్యాల సరులు విరిగి పోవునా ||పలుక||
సులభ నామాంకిత శ్రీహరిదాసుల బ్రోవ రారా
తెలుపవేమి నీదరి చేరు దారి, భక్త సులభుడ వటనే ||పలుక||

**78) తోడి - జంపె తాళమ్**

దారిని సరిగ గని నీ దరి చేరితిరా ||దారి||
పరి పరి నీగరిమ గని నీదరి మఱిగితిరా||దారి||
మఱి మఱి నీ పరిచర్య చేయు నీ దాసుడ హరి దాసుడనే
సిరి విరించి శివాదుల పరితుష్టుల జేయు ప్రశాంతి నిలయ ||దారి||

**79) కర్ణాటకకాపీ - రూపక తాళమ్**

పరితాప హరే పాలింపరా రామ ||పరి||
కరి వరద వరసుర నుత సుచరిత ||పరి||
నీ గరిమ నీ మహిమ పరికింప నీ సరి మఱి లేడే
హరిదాసాఘ విదూర ఘనానఘ ప్రశాంతిప్రద ||పరి||

**80) దేశ - రూపక తాళమ్**

సర్వ లక్షణ గుణ సంజాత సర్వ జన సంరక్షక ||సర్వ||
సర్వము నీవై సర్వము వ్యాపించిన సర్వనామివి ||సర్వ||
సర్వ ప్రాణులకు సద్గతి జూపు సర్వేశ్వర రక్షింపవే
సర్వ జీవాంతర్గత, ప్రశాంతి నిలయ శ్రీహరిదాసనుత ||సర్వ||

**81) సురటి - త్రిపుట తాళమ్**

కలి కల్మష విదూర విన రాదా నా మనవి ||కలి||
తెలిసో తెలియకో నే జేసిన నేరాలెంచకురా ||కలి||
తెలివిగా సత్యమును ప్రబోధించే సద్గురుడవే

అలవేలు మంగాధిప శ్రీహరిదాసవిభో జగద్విభో ||కలి||

**82) శుద్ధసావేరి - జంపె తాళమ్**

కలిలో తరించరే తెలిసి హరి చింతనతో ||కలి||

కలిమి లేములు కావడి కుండలని తెలియరే ||కలి||

కొలిచి కోరిన, వరదుడవని కొలిచేరు హరిదాసులు

బలిని బలిమితో గ్రసించిన త్రివిక్రమ ప్రశాంతి నిలయ ||కలి||

**83) శ్రీరాగం - ఆది తాళమ్**

చీకు చింతల వీడరే చేయెత్తి మ్రొక్కరే హరికి ||చీకు||

వేకువనే లేచి వేద వేద్యుని వేంకటేశుని వేడరే ||చీకు||

లోకులు పలుకాకులు పనికిరాని పలుకుల విన నేలకో

ఏ కులమైన నేమి కులపతి శ్రీహరిదాస సేవితుని వేడరే ||దారి||

**84) ఖరహరప్రియ - ఆది తాళమ్**

నీపదమే గదా మానిని పాప నిధనము గావించినది ||నీపద||

నీపద గరిమ గని నీ దరియే సదా సరిగ మనితినిగా ||నీపద||

నీపద దాసుడ మాపాపాల గని గావ రారా శ్రీహరి దాసాశ్రయ

నీపదమే గదా పరిపరి పరికింప సదా ప్రశాంతి ధామము గదా ||నీపద||

**85) కల్యాణి - చాపు తాళమ్**

నీసరి నీవే గదరా సదా సరిగ గావగ రారా రామ ||నీసరి||

నీసరి గరిమ గల మగ రాయుని గననిల నిక ||నీసరి||

నీసరి ధీరులమని పరిపరి పరిహసించు వారల గ్రసించేవు

నీసరిలేని నీగరిమ పరిగణించిన హరిదాస జనుల గావరారా ||నీసరి||

**86) హరికాంభోజి - ఆది తాళమ్**

మద మాత్సర్యాల మాని సదా సరిగ మనితిని గదరా ||మద||

సదయుడవు సదా సహృదయుడవు గదరా శ్రీహరి ||మద||

సదా నీ దాసుడనే నా మదమణచు వాడవు నీవే గదా

పదములనే పట్టిన హరిదాసుడ నీగుణ గానమే చేయుదు ||మద||

**87) షణ్ముఖప్రియ - ఆది తాళమ్**

సదా మనితినిరా రామ నీపద దాసునిగా ||సదా||

సదా మానినీ మమకారము మఱిగి చెడితిరా ||సదా||

నీదాసుని ఈ హరిదాసుని గని కరుణించరా

శ్రీద నీ సన్నిధియే ప్రశాంతి నిధానమందురు ||సదా||

**88) బృందావని - ఆది తాళమ్**

పరమ పురుష పరమేశ పరతత్త్వ ప్రకాశుడవే నీవు ||పరమ||

పరుల పరిహాసాల ప్రస్తుతుల పరిగణించ నేరను ||పరమ||
పురాణ పురుష పురాకృతముచే నిను స్మరించ నోచితి
పురుషార్థ సిద్ధికన్న పునీతమైన పుణ్యతీర్థ ప్రశాంతిప్రద ||పరమ||

**89) సింధుభైరవి - చాపు తాళమ్**

కాదనే వారెవరు నీవు కరుణించ దలచితే ||కాదనే||
వేద వేద్యుడవని వేనోళ్ళ పొగిడేరు నిను ||కాదనే||
ఎదనెల్ల నీ తత్త్వమే పర్వియుండెనే ఓ పరమాత్మ
నీనామ స్మరణే శ్రీహరిదాసుల తారక మంత్రము ||కాదనే||

**90) బిందుమాలిని - ఆది తాళమ్**

బ్రోవ మనసు గలుగు నేమో నా మనవి వినగ వినగ ||బ్రోవ||
త్రోవ తెలియని నను సంసారావని సంచరించు నను ||బ్రోవ||
మ్రొక్క దగిన వేల్పువే వేదనావేదనాల బాపు భగవాన్
మ్రొక్కుబడికైన శ్రీహరిదాసుడైన నా కేలూని దారి జూపరా ||బ్రోవ||

**91) పూర్వీకల్యాణి - చాపు తాళమ్**

శివ కేశవుల భేదమెంచ దగునే ||శివ||
శివ భక్తుడే రాముడని అరయరే ||శివ||
శివుడేరా రామ భక్తుడు సదా శివంకరుడు
శివ శివ యనిన శమించు హరిదాస తాపము ||శివ||

**92) టక్కా - ఆది తాళమ్**

హరిహరి యన హరించునే అరిషడ్వర్గము అరయ ||హరి||
పరిపరి హరినే కోరి కొలిచేరు సిరి విరించి హరులు ||హరి||
నరహరి కరివరద కరుణించర సరిగ సరగున
హరిగుణ గానము చేయును హరిదాస పరివారము ||హరి||

**93) శంకరాభరణం - ఆది తాళమ్**

అంతకు ఆదివి అనాదివైన అవినాశ హరే పాహిమామ్ ||అంతకు||
అంతకు సృష్టి స్థితి లయ కారక సర్వ వ్యాపక శ్రీవాసుదేవ ||అంతకు||
స్వయం ప్రకాశచైతన్య స్వరూప సంకల్ప మాతాన కమలజునకు
వేదార్థాన్ని ప్రబోధించిన ప్రజ్ఞాననిధే ప్రణతార్తిహర హరిదాసప్రభో
శరణం తవ చరణం హే సచ్చిదానంద సద్గురో పాహిమామ్ పాహి ||అంతకు||

**94) శ్రీరాగం - ఆది తాళమ్**

శ్రీహరే! మోక్ష పురుషార్థ స్వరూప పాహిమామ్ ||శ్రీహరే||
విషయముల వీడరో, విషయ వలయమైన సంసారము
క్షణికానందము ఖండఖండముల జేయు ||శ్రీహరే||

విషయ నిరపేక్షమగు అన్యము ఉత్తమమైన జ్ఞానము
సచ్చిదానందము శ్రీహరిదాస చిదానంద రూపమైన ||శ్రీహరే||

**95) గుండక్రియ - చాపు తాళమ్**

భక్తుల పాలిట భాగ్యవానుడు భద్రగిరీశునే భజింపరే ||భక్తుల||
కేవల నిరాకారము నిష్కలంకమైన శ్రీహరి తత్త్వము
సచ్చిదానంద ఘనము జ్ఞాన ఘనము అఖండమనేరు ||భక్తుల||
నింగి వోలె అమూర్తము కూటస్థమైన చైతన్యము శ్రీహరిదాస నుతుడు
దేశ కాలావధులకు అతీతుడు, నిత్య ముక్తమైన నిధిరవ్యయుడటనే ||భక్తుల||

**96) అఠాణ - ఆది తాళమ్**

మోక్ష పురుషార్థ ప్రదమైన బ్రహ్మ పదార్థము నీవేరా అక్షర ||మోక్ష||
సామాన్యులకు సాకారము నిర్మల చిత్తులకు నిరాకారముగ
సకల జన్మ పుణ్య పరిపాక రూపమైన పుణ్యతీర్థ పుండరీకాక్ష ||మోక్ష||
శ్రీమద్భాగవత మంగళశ్లోక తాత్పర్యమగు తత్త్వ ప్రకాశ
శ్రీహరిదాసార్చిత చిత్తోపరతి నిచ్చు నిరంజన నీరజాక్ష ||మోక్ష||

**97) కాంభోజి - ఆది తాళమ్**

కేవల కృష్ణ పరబ్రహ్మ పరమాత్మవు నీవేరా ||కేవల||
కేవల జ్ఞానమయ కరుణామయ సదయ హృదయ ||కేవల||
శ్రీహరి నీ అనుగ్రహమున్న అహమ్ బ్రహ్మాస్మి
అను స్ఫురణ చిత్తోపరతి కలుగునే సదా సరిగ ||కేవల||
శరీరాది ప్రపంచము తత్సంబంధ చిత్త ప్రవృత్తులు
హరించు హరిదాసనుత అచ్యుత అనంతశ్రీ ||కేవల||

**98) సామ - చాపు తాళమ్**

అరయరో సృష్టికెల్ల ఆత్మయైన అనంతశ్రీని శ్రీహరిని ||అరయరో||
హరి విరించి శివాదుల స్వరూపాల అలరు ఆర్యుని ||అరయరో||
నిస్సారము సంసార చక్రమున పరిభ్రమించు ప్రజలారా
త్రికరణ శుద్ధిగ భజింపరో భక్త వత్సలుని భక్త వరప్రదుని ||అరయరో||
అఖండ తత్త్వ మాకందము హరిదాస వత్సలుడు
అఖండ దయారస మూలకందము అమరేశ్వరుని ||అరయరో||

**99) తిలక్ మోధక్ - ఆది తాళమ్**

వస్తువులంతకు మూల వస్తువు పరావస్తువు నీవేరా ||వస్తువు||
పరావస్తు విస్తారమే ప్రపంచ మనేరు ప్రబుధ వర్గము ||వస్తువు||
అఖిల చరాచరాత్మక వస్తువిస్తార మూల కారకుడవు నీవేగదరా
అఖండానందాశ్రమ సురనరాశ్రయ సదాశ్రయుడవే సమస్తానికి ||వస్తువు||

శబ్ద బ్రహ్మ పరబ్రహ్మవే నిన్నే అభ్యర్చింతునిక
సత్య జ్ఞానాత్మక శాశ్వత బ్రహ్మ, హరిదాస నుత ||వస్తువు||

**100) కేదారగౌళ - రూపక తాళమ్**

త్రికాలజ్ఞ త్రివిక్రమ త్రిభువనేశ నమో నమః ||త్రికాల||
సచ్చిదానంద జగద్పావన జగద్గురో జగద్వంద్య
నిత్య చైతన్య ప్రకాశ బృహదీశ ఈశ భద్రగిరీశ ||త్రికాల||
నిర్వికార నిధిరవ్యయ నిత్యము సత్యమైన సద్బ్రహ్మ
సర్వ వ్యాపక శ్రీహరిదాసేశ్వర ప్రస్తుతి చేసేరు నిన్నే ||త్రికాల||

**101) ద్విజావంతి - రూపక తాళమ్**

చైతన్య ప్రభో శ్రీహరే దాసోహం తవ పద దాసోహమ్ ||చైతన్య||
సర్వ వ్యాపక వాసుదేవ నీలీలా కల్పితమైన
విశ్వమందు వివిధ రూపల విరాజిల్లు విరాడ్రూప ||చైతన్య||
దారుణ కలి కల్మషాలకు చిక్కకుండ నను జూడరా
పరతత్త్వ ప్రాప్తికై ప్రకీర్తించేనురా శ్రీహరిదాస విభో ||చైతన్య||

**102) అమృతవర్షిణి - ఆది తాళమ్**

నీకృష్ణ తత్త్వమునే ఆశ్రయించుదు భక్తిభావముతో ||నీ||
నీమూర్తి కనులకు మనోబుద్ధులకు మనోహరమై మనునటనే
నీనిర్మల స్ఫటికాకారము నిరావరణ సచ్చిత్సుఖ గర్భమనేరు ||నీ||
అప్రతిమాన ప్రజ్ఞాన ప్రదీప్త చైతన్య స్వరూప కేవల చిన్మయానంద
శ్రవణ స్మరణములచే హరిదాసుల హృషీకములు ఆహ్లాదమందునే ||నీ||

**103) సరసాంగి - ఆది తాళమ్**

మాబోంట్లకు తెలియునా నీమూర్తి నిర్మల చిన్మయానంద ||మా||
నిష్క్రియుడవయ్యూ మాయాశక్తిని ప్రేరేపించు క్రియమానుడవు గదరా
హే చైతన్యమూర్తే కలుగు నటనే ఒక ప్రేరణ నీ సాన్నిధ్యము వలన ||మా||
కల్పాంతమందు లీనమౌ అనిర్వచనీయ మాయ, మఋల నీప్రేరణచే
అభివ్యక్తమగునట కల్పాదియందు, ఓ శ్రీహరిదాసార్చిత సుచరిత ||మా||

**104) కల్యాణి - ఆది తాళమ్**

మాయాతీతము చైతన్య స్ఫోరకమైన పరమాత్మవే ||మాయా||
సత్వ గుణము పూనిన లీలా విగ్రహధారే శ్రీహరే ||మాయా||
అనంత మహిమా విలాసాల యుగ యుగాల నవతరించు
లీలా విగ్రహ శ్రీరామ శ్రీకృష్ణ పరాత్పర, పరబ్రహ్మ ||మాయా||

**105) ఆనందభైరవి - చాపు తాళమ్**

నిష్కామ కర్మనుష్ఠానులకు నిశ్శేష పుణ్య స్వరూప ||ని||

లక్ష్మికిరవైన శ్రీకంహరే శ్రావణమేఘ శ్యామలాంగ ||ని||
తనరు నవ మోహనాంగ సారంగ సర్వాంతరంగ కావేటిరంగ శ్రీరంగ
ఉపాసకుల హృదయ పద్మాల పరమానందామృత వర్షము కురిపించు
శుద్ధ తత్త్వమయ శ్రీహరిదాసనుత అప్రమేయ వరద శ్రీద నీకు నీవేరాసాటి ||ని||

**106) రీతిగౌళ - ఆది తాళమ్**

నిను చూచి తరించుటే ఈ హరిదాసుని ధ్యేయము||నిను||
చిదానంద దాయక సుమనోహరము నీదివ్య మూర్తట||నిను||
లింగ శరీర ధారులు జీవులు, జనన మరణాది దుఃఖాలు
తప్పవుగ, అగ్రాహ్యము జగాల నీ సృష్టి వైవిధ్య కల్పన||నిను||

**107) ఆరభి - ఆది తాళమ్**

ఆశ్రితజన మందార నీ సన్నిధి సదాపెన్నిధి||ఆశ్రిత||
ఇత్తువు వినతులైన హరిదాసులకు అయాచితముగ పురుషార్థాల
నిష్కామ భక్తుల అప్రమేయ వరద పరమానంద మోక్ష ప్రదాత||ఆశ్రిత||
నాకమందలి పారిజాతమ, ఫల ప్రదాతవట కామితార్థులకు
నిరుపమ నిరవధిక సుఖప్రద అందరిని దరి చేర్చు వరప్రద||ఆశ్రిత||

**108) తోడి - చాపు తాళమ్**

కోర్కెలు తీర్చేరు కొందరు దేవతలు కోరి కొలిచి నంతనే||కోర్కెలు||
కోరి నంతనే మనసార నిన్నే నీవిచ్చుకొనేవు ముదముగ||కోర్కెలు||
హరి దాసార్చిత శుద్ధ చైతన్య స్ఫూర్తివి నీవంటిని గదరా
నిన్నరయ నేరని అన్య దేవతారాధకులు అధములు అరయ||కోర్కెలు||

**109) కేదారగౌళ - ఆది తాళమ్**

ఆత్మానుభవమును అనుగ్రహించు ఆత్మారాముడవే||ఆత్మా||
జీవ రూపాన సంసారమున బడద్రోయు వాడవు నీవేరా||ఆత్మా||
నీదైశ్వర్యము నిర్దేశించును అజరుద్రాదుల వారివారి స్థానములందు
నిగ్రహించును తేజోవంతులు శంకరాదుల నీదు అశేష తేజస్సంపదలు||ఆత్మా||

**110) మాయామాళవగౌళ - ఆది తాళమ్**

నిన్నరయు వాడవు నీవేరాహే ప్రజ్ఞా నిధే శ్రీనిధే||నిన్నర||
నిరతము నీనామ సంకీర్తనముచే, భవహరమగునే||నిన్నర||
అజ్ఞాన జనిత రజోగుణ రూప బల దర్పాల ప్రదర్శించేరు
ఐశ్వర్యోన్మాదులు, మహదైశ్వర్య నీవో ఆత్మజ్యోతివి||నిన్నర||
భగవచ్ఛబ్దమునకు పరమార్థమైన శ్రీహరిదాస విభో జగద్విభో
సిరి కిరవైన శ్రీవిభావన మాయాతీత స్వరూప స్వయంజ్యోతిర్మయ||నిన్నర||

**111) బిలహరి - చాపు తాళమ్**

తిరుమలేశుని తిలకించిన ధన్యుడగునే ఈ హరిదాసుడు ||తిరు||
వెలుగు భాను ద్యుతి పగిది కిరీటము మకుటమున,
శోభిల్లు కస్తూరి తిలకము చెలువుగ లలాటమున ||తిరు||
స్రవించు కరుణా రసాంబుధి, సూర్య చంద్రులై చెలంగు కందోయి
వెలుగు దరహాస వదనము రమ్యమగు నాసా పుటములతో ||తిరు||

**112) బృందావనసారంగ - ఆది తాళమ్**

రుచిరాంగద నీ అందచందా లెంచ తరమా ||రుచి||
చెక్కుల జిగిగొల్పునే మకరాభ కుండల ద్వయము
సొగసుగ మెఱయునే కమనీయ కంఠమున కౌస్తుభమణి ||రుచి||
వెలుగొందునే వక్ష స్థలమున ఇంపైన శ్రీవత్స చిహ్నము
హే వనమాలాధార శ్రీహరిదాస మనోహర మురహర శ్రీకర ||రుచి||

**113) మోహన - ఆది తాళమ్**

మారజనక మాధవ నీకు మంగళము ||మార||
వింతల కెల్ల వింతైన విశ్వరూప విశ్వ మోహన ||మార||
భువనాల పూజనీయుల కెల్ల పూజనీయ
మోహనములన్నిటికన్న సమ్మోహన ||మార||
కాంతినిధుల కెల్ల కాంతము మధువుల కెల్ల సుమధురము
నిద్దపు నీటులందు నెర నీటువై నెగడు శ్రీహరిదాస నుత ||మార||

**114) నాయకి - చాపు తాళమ్**

మఱి మఱి మననము చేయు వారిని మురిపింప జేసేవుర ||మఱి||
నీ రూపము అత్యద్భుతము అతులిత సౌందర్య లహరి
పరబ్రహ్మానందముగ తనువులు పులకరింప జేయునే ||మఱి||
రమ్య మనోహర కనువిరి, కనులకు ఆనంద భాష్పాల
ఘనముగ కురిపించు శ్రీహరిదాస మనోజ్ఞ ముగ్ధమోహన ||మఱి||

**115) సారంగ - చాపు తాళమ్**

సులభ సాధ్యుడ వనేరు సాధకులైన సద్భక్త గణము ||సులభ||
ప్రేమాతిశయ రూపమైన నీయెడల భక్తియున్న ||సులభ||
పురందర రామదాస అన్నమయ్య త్యాగరాజాది హరిదాసులు కొలుచు
సౌందర్యైక రస స్వరూపుడవు నీవేగా సారసాక్ష సారంగ ||సులభ||
కర్మ జ్ఞాన యోగముల కంటెను గొప్పయని సద్భక్తి కొలిచేరు
పరాశర నారదాది యోగీశ్వరులు, అత్యుత్తమమంద్రు భక్తి యోగము ||సులభ||

**116) సింధుకన్నడ - ఆది తాళమ్**

నీయందు భక్తియే ప్రగతికి ప్రమాణము ప్రతి జీవికి ||నీయందు||

దూరాన ఫలించు స్వధర్మాచరణమను నిష్కామ కర్మ యోగానుష్ఠానము
అవ్యక్తము అమానుష గోచరము ఉపనిషత్ప్రతిపాదిత బ్రహ్మ జ్ఞానము॥నీయందు॥
ఎన్నగ కడు అరుదిలలో నిరీషణులు నిరాసక్త కర్ములు
భక్తిగల హరిదాసులకు అనుత్తమమైన లక్ష్యమట నీవు॥నీయందు॥

**117) ఖరహరప్రియ - చాపు తాళమ్**

సద్యోముక్తిచేకూరు సద్భక్తిసంపూజించిన॥సద్యో॥
హరి భక్తికథా రసామృత ఝరిని సొక్కరే
సునాయాసముగ సమాధి సిద్ధి స్థిరమగునే॥సద్యో॥
హరి చరణారవింద భక్తిరసాత్మక చిత్తము
శ్రీహరిదాసుల సొత్తనేరు సురనర వానరులు॥సద్యో॥

**118) ఆభేరి - చాపు తాళమ్**

నీపాద సేవయే సకల పురుషార్థాల నిచ్చు॥నీపాద॥
నా ప్రాపు నాప్రాణము నీవే గదా శరణగత త్రాణ॥నీపాద॥
ఉల్లమందు జొచ్చె సతతము నీనామ సంకీర్తనము
నీ సౌందర్యోపాసనచే మది పులకరించు నిరతము॥నీపాద॥
పారాయణ చేసేరు నీ లీలలనే అంతట హరిదాసులు
సర్వాభీష్ట ప్రదాయక సదా సన్నుతించేరు నిన్నే॥నీపాద॥

**119) శహన - ఆది తాళమ్**

నను కరుణించ రావేరా నాదు దైవమ॥నను॥
క్లేశ పరచు వాత పిత్త శ్లేష్మాది రోగాలు,
వ్యాకుల పఱచు రాగ ద్వేష మనో క్లేశాలు॥నను॥
నీ పదారవింద ధ్యాన సంపద నాకొసగరా
సిరి విరించి హరాదుల బ్రోచు హరిదాసనుత॥నను॥

**120) రేవతి - ఆది తాళమ్**

నీ దయ కలిగిన జాలు జనులకు॥నీ దయ॥
ఆధి వ్యాధులు ఉపశమించుట తథ్యమటనే
నిరతిశయ సుఖస్వరూప మోక్షమందేరు॥నీ దయ॥
ఎందరో హరిదాసులు జీవన్ముక్తులట
నీకు భక్తులై విషయ విరక్తులైన వారలు॥నీ దయ॥

**121) కాంభోజి - ఆది తాళమ్**

పరమోన్నత భక్తిస్థాయి నందరే హరిదాసులారా॥పర॥
ఇంతకన్నా కావలసిన సంపద్విభవము లేదిలలో॥పర॥
నిగూఢాత్మ వర్తనులు హరి పాదోదక తీర్థ సంసేవితులు

జలక మాడేరు సతతము బ్రహ్మానంద పారావార పూరమున||పర||

**122) రేవగుప్తి - చాపు తాళమ్**

నా భవతాపాల నణచరా హరిదాసనుత||నా||
నీ పావన సన్నిధి చరించు సౌభాగ్యము
నా పాదాలకు ప్రాప్తించునా పరాత్పర||నా||
కలుగునా చేతులారా విరుల పూజించు పుణ్య ఫలము
వీనులకు విందొనర్చు నీ సంకీర్తనము విను భాగ్యము||నా||

**123) నారాయణగౌళ - ఆది తాళమ్**

నీ చిద్రసాత్మక చిద్రూపము ప్రావిర్భవించ నీయరా||నీ||
మానసిక శారీరక రోగాల కృశించు నా హృదిని||నీ||
నీపాద తులసీ కుసుమ పరిమళ గంధము
అఘ్రాణించు అదృష్టము నా కబ్బునా స్వామి||నీ||
నీగుణ గణాల కడుపార పొగడిన చాలునట
మేను పులకరించేను హర్ష భాష్పాల వెలిగేను||నీ||

**124) కానడ - చాపు తాళమ్**

ఓ సద్గుణ సాంద్ర రామచంద్ర నీకపకీర్తి వలదు సుమా||ఓ సద్గుణ||
నిను కాదని నీయెడ విముఖులైన వారు సుఖముగా ఉండిరే
నీపై ప్రీతిగొన్న నేనో పరిపరి పరితాపాల పాలయ్యేనురా||ఓ సద్గుణ||
నీకరుణా కటాక్షాల నీ కడకంటి చూపుల ఒకపరైన
నోచుకోలేని వాడనంటినే శ్రీహరిదాసనుత సుచరిత||ఓ సద్గుణ||

**125) యదుకులకాంభోజి - చాపు తాళమ్**

పలు మాటలతో పని యేమిరా పతిత పావన రామ||పలు||
నను కరుణించ సరగున రారా సహజగుణ రామ||పలు||
నీవే యంటినే చెలియలి కట్ట ఆ కడలేని దుఃఖజలధికి
నీకన్న దిక్కెవరురా దుస్తర భవార్ణవము దాట||పలు||
నీదు చరణాల వ్రాలి పుష్ప గుచ్ఛాల ప్రీతితో
నిన్ననుదినము అర్చించు హరిదాసుడ గదరా||పలు||

**126) హంసనాద - ఆది తాళమ్**

ఆరోగ్య భాగ్య మీయవయ్యా నీ ఆరాధనకై||ఆరోగ్య||
నీమూర్తివైభవమును తదుపాసనా విధాన మరయగోరు
నీ తత్త్వోపాసనసేయు నీచరణ దాసుడ నంటిని గదరా||ఆరోగ్య||
యమ నియమాది అష్టాంగ యోగ నిష్ఠాచరణకై
అనిశము యత్నించు హరిదాసుడను గదరా, నాకిక||ఆరోగ్య||

**127) ఆహిరి - ఆది తాళమ్**

నీ ముందే పడియుండు సదవకాశమీయరా॥నీ॥

సూక్ష్మ శరీరమైన మనసు నిలకడకు తారమెంచి

ఆత్మానుభవముతో అర్చించేనురా ఆత్మారామ॥నీ॥

నీదు ఉపాసనందు ధారణాది యోగాలందు అనవరతము

ఇంద్రియ మనోబుద్ధు లుంచేనురా శ్రీహరిదాసుడనే॥నీ॥

**128) వసంతభైరవి - జంపె తాళమ్**

నీదయ యున్న చాలు నీదాసునకు శ్రీహరిదాసునకు॥నీదయ॥

అంతరంగాన నీ దివ్య ప్రభావము పడసిన ధన్యుడను॥నీదయ॥

ధ్యానములో లీలగా స్ఫురించు నీ రూప విభవము

ధారణ సేయువాడను గదా నా బుద్ధి ప్రపత్తులను॥నీదయ॥

**129) రీతిగౌళ - చాపు తాళమ్**

నీ సౌందర్య విభవాలు ప్రదీప్తమగు నఖశిఖ పర్యంతము॥నీ॥

సుందర మూర్తినే ధ్యాన యోగాన యజింతు నంటినే॥నీ॥

నీవే దిక్కుగ గంటిని చిక్కు లన్నిటిని గెంటితిని

నీ దివ్య చరణాలే శరణంటినే హే హరిదాస వినుత॥నీ॥

**130) అఠాణ - చాపు తాళమ్**

పరిపరి ప్రపూజించేనురా పరిపూర్ణ చంద్ర దరహాస వదన॥పరి॥

సాంద్రానంద రస స్వరూపము అభివ్యక్తము చేయరా నాకు॥పరి॥

నీ రూపము సద్బ్రహ్మ రూపము కేవలము అతీంద్రియ గ్రాహ్యమట

నీ రూప మాధుర్యమందు మఱి మఱి మరలుకొన్న శ్రీహరిదాసుడ॥పరి॥

**131) కాంభోజి - ఆది తాళమ్**

ప్రాప్తించునే నిర్వికల్ప సమాధి నీయందు భక్తి మిక్కుటమైన॥ప్రా॥

పరబ్రహ్మ రసాస్వాద సంపూర్ణానుభవము కలుగు అద్భుతముగ॥ప్రా॥

లయ విక్షేప కషాయ రసాస్వాదాలు నాలుగు విఘ్నాలున్న,

తథ్యముగ ధారణ ధృఢమగు శ్రీహరిదాస ప్రబుధులకు॥ప్రా॥

**132) దేశి - ఆది తాళమ్**

ముక్తులై సంచరించేరు శ్రీశుక నారద హరిదాసులు॥ముక్తులై॥

పూర్వ సంచిత కర్మలు సంశయ విపర్యాలు నశించు

నీ స్వరూప సందర్శనముచే నిరంతర భక్తితత్పరులై॥ముక్తులై॥

బంధాలన్ని వీడి పరమనిష్ఠ కలిగినను, తప్పదట

ఈతి బాధలు భువిలో ప్రారబ్ధశేష మున్నంత వరకు॥ముక్తులై॥

**133) బలహంస - చాపు తాళమ్**

మనోబుద్ధుల పట్టరో సిద్ధ సమాధి పొందరో శ్రీహరిదాసులార ॥మనో॥
ముక్తిని బడయుటకై యోగ వశము సేయరో ప్రాణాన్ని
నడపరో దానిని షట్చక్రము నుండి ఊర్ధ్వ ముఖముగా ॥మనో॥
నిరాగులై సద్యోముక్తి కోరరో, బ్రహ్మ కపాల మోక్షమై తనరు
వెలుగులో సాయుజ్యమవరో సద్గతి యగు హరియందు ॥మనో॥

**134) నళినకాంతి - ఆది తాళమ్**

నను కటాక్షించు సమయ మిదేరా రామ అభిరామ ॥నను॥
యుగ దోషాలకు జనన మరణ యుత సంసారానికి లోనుకాక
నిను చేరు సన్మార్గ మేదిరా సద్గుణ స్తోమ సద్గతి నీవేరా ॥నను॥
పరమ పవిత్రము, పాప లతలకు లవిత్రము శ్రీవిష్ణు క్షేత్రము
పరమ భాగవతులకు పాత్రము నీవేరా శ్రీహరిదాసనుత ॥నను॥

**135) నీలాంబరి - చాపు తాళమ్**

నీ నామ స్మరణ మాత్రాన ధన్యులయ్యేరు హరిదాసులు ॥నీ॥
సరగున నను కరుణించు ఘడియ దాపాయెరా స్వామి ॥నీ॥
సర్వ భూతాత్మక సర్వేశ్వర సర్వదా నీగుణ ప్రస్తుతి చేసేరు
భూతక్షేమ వృద్ధులకై భువిని వెలిగిన భద్రగిరి ధామ శ్రీరామ ॥నీ॥

**136) శహన - చాపు తాళమ్**

ప్రసాదించరా పరమాత్మ వినిశ్చితమైన వివేక సారాన్ని ॥ప్రసా॥
నీ విభూతిని వివిధ గతుల పొగడిన చాలునంద్రు అందరు ॥ప్రసా॥
నీ చరణాలంటిన గంగాభవానికి కలిగె సర్వోత్తమ మహిమ
నీపుణ్య చరితాన్నే సంకీర్తించేరు నీ దాసులు శ్రీహరిదాసులు ॥ప్రసా॥

**137) సాళగభైరవి - ఆది తాళమ్**

సర్వము సర్వేశుని స్వరూపమని విశ్వసించరో ॥సర్వము॥
సర్వజీవ హృదయేశుడు శ్రీహరిదాసేశుడే ॥సర్వము॥
సర్వ వ్యాపకాల కట్టిపెట్టి సరిగ వినరో హరి కథలనే
సర్వానికి సర్వదా సద్గతి సన్నిధి సత్సార్వభౌముడే ॥సర్వము॥

**138) నాదచింతామణి - రూపక తాళమ్**

హరి గుణ గాన గరిమ పరి పరి వినరే విబుధులారా ॥హరి॥
వినగ వినగ రాగము అతిశయించు ఉన్మాద మగునటుల
హరి హరి యనగ యనగ అంతు చిక్కు హరి యంతరము ॥హరి॥
విక్షేప రహితమై నిరతము నిలుచు బుద్ధి త్రిగుణ రహితమైన
హరిదాసుల హృదయాల విహరించు విష్ణువే ప్రభవిష్ణువు ॥హరి॥

**139) మధ్యమావతి - చాపు తాళమ్**

********************

అహరహము అర్చించేరు హరిదాసులు నీనిజ దాసులు ||అహరహ||
సిద్ధించునటే శ్రీహరి తత్త్వజ్ఞాన ప్రకాశము ముక్త సంగునకు
చిజ్జడ రూపమై అహంకార మణుగు వాసనా రహితమగు ||అహరహ||
చిత్తమున సత్త్వ ప్రధానమగు కామ మణగిననసే
నీ దర్శనమగు నీదాసునకు, ఏకాగ్రమైన భగవాన్ ||అహరహ||

## 140) ధేనుక - ఆది తాళమ్

హరి దర్శనమైన ఫలోన్ముఖమగు కర్మ లన్నియు ||హరి||
హరిపైన భక్తి కలిగిన మనోహ్లాదము కడు కలుగు ||హరి||
హరిదాసులారా కర్మలు వాసనాప్రేరితములని తెలియరే
హరి పరమైన కర్మలు వాసనా క్షయము చెందునట ||హరి||

## 141) జ్యోతిస్స్వరూపిణి - త్రిపుట తాళమ్

శుభ ప్రదమగు శ్రీమద్భాగవత కథల శ్రవణ మననము వలన ||శుభ||
శాస్త్ర సారము భగవత్కృత్యము సృష్ట్యాది లీలలు అవతారమహిమ
శ్రీకృష్ణ తత్త్వము భక్తికి అంతర్భూతములైన యతి వృత్తాలనేరు బుధులు ||శుభ||
ఇంతింతనరాదు కలిశక్తి, కుంఠిత పఱచు సత్త్వగుణ సంచయాల,
ఎంతెంతో యెంచ హరిదాసార్చితుని ప్రస్తుతి, కలిమల ప్రభంజనము ||శుభ||

## 142) బహుదారి - ఆది తాళమ్

జీవన్ముక్తికి సాధనమే సద్భక్తియని ఎంచరో సజ్జనులారా ||జీవ||
సర్వ శాస్త్రేతిహాస జ్ఞానమేల నీయందు భక్తియున్న చాలునట
సమసి పోవు నీస్మరణ వలన ఘోరమైన సంసార తాప భారాలు ||జీవ||
సద్ధర్మమునకు ఫలము ముక్తియే, ప్రపంచార్థము కాదనేరు
తత్త్వ జ్ఞానమే దేహ ధారణకు ఫలమనేరు హరిదాసులు ||జీవ||

## 143) లతాంగి - ఆది తాళమ్

ఏకము అద్వితీయము సచ్చిదానంద బ్రహ్మ మొకటే ||ఏకము||
ధర్మ జిజ్ఞాసే పరమాత్మ తత్త్వజ్ఞానము సుజ్ఞానమదే ||ఏకము||
సుజ్ఞానమే బ్రహమందురు ఔపనిషదులు, పరమాత్మ యనేరు
హిరణ్యగర్భులు, భగవానుడనేరు శ్రీహరిదాసులు తత్త్వజ్ఞులు ||ఏకము||

## 144) మణిరంగు - చాపు తాళమ్

మూడు గుణాల వెలుగు ముక్తిప్రదాయక నను మఱువకురా ||మూడు||
హరివిరించి శివాదుల నామాల నలరు త్రిలోకేశ త్రిమూర్తి ||మూడు||
తమోగుణాన్విత ఉపాధితో వెలుగు శివుడవు నీవేగ
రజో రాగాత్మక ఉపాధితో అలరు అజుడవు నీవేరా ||మూడు||
నిర్మల స్ఫటికాకార శుద్ధతత్త్వ ప్రకాశమగు ఉపాధితో

తనరుతత్త్వజ్ఞానప్రద శ్రీహరిదాస ప్రపూజిత పురందర ||మూడు||

**145) శ్రీరంజని - చాపు తాళమ్**

త్రికాలాతీతమై షడ్వికార రహితమైన సత్పదార్థము నీవేరా ||త్రికాలా||
నామ రూప రహిత ఓ పరాత్పర సర్వ వ్యాపక శ్రీవాసుదేవ ||త్రికాలా||
నీవేరా జగద్కారణము హే సర్వశక్తిస్వరూప శ్రీహరిదాసేశ్వర శ్రీహరే
నీ దుశక్తివిలాసాలేగ జగద్సృష్టి, యెన్నగ నీ లీలలెన్నో మది పులకరించు ||త్రికాలా||

**146) శివశక్తి - రూపక తాళమ్**

శివం శంకరం శుభకరం పరాత్పరం ప్రణమామ్యహమ్ ||శివం||
నాదాత్మకం నందివాహనం నటభైరవం నమామ్యహం ||శివం||
గంగాధరం గౌరీనాథం ఘోరాఘ పరిహారం పాహిమామ్
అఘోరం ఆనందభైరవం అప్రమేయ వరదం వందేహమ్ ||శివం||
శివస్య హృదయగుమ్ విష్ణుమ్ శ్రీహరిదాసనుతం స్మరామ్యహమ్
శ్రీకంఠం శాంతం శూలపాణిం పరాత్పరం పశుపతిం భజేహమ్ ||శివం||

**147) మలహరి - చాపు తాళమ్**

సర్వ భూతాత్మ భూతకృత్ నీవు లేని భూతమే లేదు ||సర్వ||
సర్వ నామ రూపాల పఱగు భూతాలు ఉపాధి భేదమువలన
సర్వాంతర్యామివగు ఓ హరి నీకు ఆపాదించేరు అనేకత్వాన్ని ||సర్వ||
సర్వ రూపాలలో పొరలు పరమాత్మవు నీవేరా శ్రీహరిదాస సన్నుత
సర్వ భూతాల సూక్ష్మేంద్రియాల తనరు నీ పరతత్త్వము అద్వితీయము ||సర్వ||

**148) దేవగాంధారి - చాపు తాళమ్**

సురనర జలచరజంతు రూపాల రాజిల్లునే నీదవతారాలు ||సుర||
షోడశ కళా నిధివని అర్చించేరు హరిదాసులు అహర్నిశలు ||సుర||
మదహంకార పంచ తన్మాత్రల ఉత్పన్నమైన ఏకాదశేంద్రియాలు
పంచ భూతాలతో కూడిన షోడశ కళలు నీ యంశాలేగ విరాడ్రూప ||సుర||

**149) కాపీనారాయణి - ఆది తాళమ్**

ఆది నారాయణ అవతారాలన్నిటికి ఆదివైన నీకు అభివందనాలు ||ఆది||
త్రిగుణాతీత త్రివిక్రమ త్రికాలజ్ఞ శ్రీహరిదాసవిభో విరాణ్మూర్తే ||ఆది||
సహస్ర శీర్షాలు సహస్రాక్షులు సహస్రపాదోరు భుజ వక్త్రకమలాల
సహస్రకిరీట మకుట కుండలాల నలరు మహోర్వ్వ అజహరార్చిత ||ఆది||

**150) గరుడధ్వని - ఆది తాళమ్**

మోక్ష ప్రదుడవని ప్రస్తుతించేరు ప్రముఖులు ||మోక్ష||
సూక్ష్మ శరీరము మనసు నిలకడకు ప్రణవ నాదాన్నే
హృదయాన నిలిపేనురా శ్రీహరి దాసజన రక్షక ||మోక్ష||

ప్రాణాయామముచే దుర్విషయ సంగతిని దూరీకృతము చేసేనురా,
ఇంద్రియాల ప్రత్యాహార మొనర్చి అనుక్షణము నిరీక్షించేనురా ||మోక్ష||

**151) బేగడ - చాపు తాళమ్**

ధ్యానమందు లీలగ గోచరించు నీ రూపము ||ధ్యాన||
పరిపరి బుద్ధిని ధారణ సేయు శ్రీహరిదాసుడ ||ధ్యాన||
బుద్ధి గతమైన దోష పరిహారార్థము అర్చించేనురా నిను
అంతరంగమందు అనంత భక్తిప్రపత్తుల ప్రసాదించరా ||ధ్యాన||

**152) రీతిగౌళ - ఆది తాళమ్**

సుమనోజ్ఞము సుమనోహరము నీ చిన్మయ చిద్రూపము ||సుమనోజ్ఞ||
ధ్యానయోగ నిరతాత్ముడ నీవాడ శ్రీహరిదాసుడనే ||సుమనోజ్ఞ||
దిక్కు నీవే నీదివ్య పద పద్మాలే ప్రశాంతి ప్రస్థానము
చిత్తోపరతి నీవేరా సిద్ధ సమాధి పొంద ప్రోత్సహించరా ||సుమనోజ్ఞ||

**153) శుద్ధవసంతం - ఆది తాళమ్**

సదా సదాచారుల సాంద్రానంద ఘనైక రసానుభూతివే ||సదా||
సదానంద రసాంతరంగులు హరిదాసుల హృషీకేశ ||సదా||
జ్ఞాతజ్ఞాన జ్ఞేయ రూపములను త్రిపుటి భేదాభేదాలకు అతీత అద్వితీయ
అంతరింద్రియ గ్రాహ్యమైన అనంతశ్రీ అప్రమేయ వరద సనాథ ||సదా||

**154) పాడి - త్రిపుట తాళమ్**

కేవల శుద్ధతత్త్వ బ్రహ్మమై వెలుగు యేకో నారాయణ ||కేవల||
త్రిగుణాలు సామ్యావస్థలో నుండ, కారణమైన సూక్ష్మ ప్రకృతి
లీనమగు నీయందు, సుస్థిరముగ నుండునే స్థూల ప్రపంచము ||కేవల||
ప్రాకృతము ప్రళయమందు చిద్విలాస రతినంది
యోగనిద్ర నలరు శ్రీహరిదాస విభో విరాడ్రూప ||కేవల||

**155) ఖరహరప్రియ - ఆది తాళమ్**

ఏకార్ణవమైన క్షీరార్ణవమున విశ్రమించు విరాణ్మూర్తే శరణ్యము ||ఏకార్ణవ||
లోకకల్యాణానికి గోచరమగు ఉపాదాన పదార్థమగు అవ్యంగ
యోగి జనులజ్ఞాన చక్షువులకు మాత్రమే గోచరమగు వరేణ్య ||ఏకార్ణవ||
కమలజున కిరవైన కమల గర్భ శ్రీహరిదాసనుత సన్నుతాంగ
సర్వాంతరాలకు మూలాధారముగ నెలవైన వర ప్రణవాకార ||ఏకార్ణవ||

**156) సావేరి - చాపు తాళమ్**

శుద్ధ తత్త్వమయ మూర్తి సుజ్ఞానానంద నీకు వందనాలు ||శుద్ధ||
శుభ ప్రదుడవనేరు కర్మ నిష్ఠులకు, కర్మ సమాప్తైన కనబడు ||శుద్ధ||
ఉపాసనా సామర్థ్యమిచ్చు ఆయురారోగ్య వరప్రదాత

నీ దాసుడ శ్రీహరిదాసుడనే అవ్యక్త బ్రహ్మోపాసకుడనే॥శుద్ధ॥
**157) జనరంజని - చాపు తాళమ్**
విశ్వరూప విరాడ్విగ్రహానికి జీవ స్వరూపుడవే॥విశ్వ॥
విశ్వమంత విస్తరించి యున్న విశ్వాత్మ విశ్వప్రభో
పరబ్రహ్మముగ పఱగు శ్రీహరిదాసేశ్వర॥విశ్వ॥
పంచ ప్రాణాలు దశేంద్రియాత్మక లింగ శరీరాభిమానాలచే ప్రవృద్ధమైన
రజో గుణ వికారాల కారణమైన విషయ భోగాల విచిత్ర రచనా విశారద॥విశ్వ॥
**158) విజయశ్రీ - ఆది తాళమ్**
జగద్రచన చేపట్టిన కమలజునకు మార్గ దర్శివైన జగద్గురో॥జగద్రచన॥
మాయామోహ రాగద్వేషభయ భ్రాంతితతి రహిత
అనంతశ్రీ అప్రతిహత ప్రశాంతి నిలయము నీవేరా॥జగద్రచన॥
స్వయం జ్యోతిర్మయ భానుని భాసింప జేయు భవ్య గుణధామ
పరిపరి పూజించేరు వర నారద పరాశర హరిదాసు లందరు॥జగద్రచన॥
**159) చింతామణి - చాపు తాళమ్**
ఏ పేరున వెలిసిన ఏ రూపాననున్న పరమాత్మవు నీవొకడివే॥ఏ పేరున॥
ఉపాధి వైశిష్ట్యాన్ని బట్టి మూర్తిత్రయముగ తనరు చిద్రూప॥ఏ పేరున॥
ప్రస్తుతించేరు శ్రీహరిదాసవరదుని పరాత్పరునిగ
ప్రశాంతి నిలయమంద్రు పరతత్త్వజ్ఞులు నివృత్తాత్మలు॥ఏ పేరున॥
**160) వాగధీశ్వరి - చాపు తాళమ్**
మోక్షమే శాశ్వత సుఖము సుర నర ప్రముఖులకు॥మోక్ష॥
మోక్ష ప్రదాత శ్రీహరిదాస వరదుడే అక్షరుడు॥మోక్ష॥
ప్రపంచ ప్రవృత్తుల పరిభ్రమించు పామరులకు పరికింప
ప్రశాంతి ప్రదాత ప్రజ్ఞాన ప్రభాకరుడే ప్రత్యక్ష నిక్షేపము॥మోక్ష॥
**161) నాటకురంజి - ఆది తాళమ్**
సర్వ శాస్త్రాధార ఆదిదేవ వేద పురుష ప్రణమామ్యహమ్॥సర్వ॥
అప్రమేయ అనంతానంద, నీవు ప్రతిపాదించు ధర్మమే ఆనంద భైరవము
అజవందిత హరిదాసార్చిత అరయ నీవేగద ప్రశాంతి స్థావరము॥సర్వ॥
త్రికాలాతీతహరి షడ్వికార రహిత, సత్పదార్థము సర్వ వ్యాపకము
సర్వాధారము సదాశ్రయము నీవేరా పరమేశ పరేశ సర్వేశ్వర॥సర్వ॥
**162) నటభైరవి - రూపక తాళమ్**
అనుక్షణము సార్థకమగు గతి సద్గతి సరిగ గనరో॥అను॥
కేవలకైవల్య ప్రదమగు వైకుంఠ ధామమనేరు హరిదాసులు॥అను॥
సంసారము క్షణ భంగురము కడు దుఃఖ దాయకము

స్వల్పము జీవుల ఆయుష్కాలము బుద్బుద ప్రాయము ||అను||

**163) కీరవాణి - చాపు తాళమ్**

సనాతన నీ సద్గుణ సంకీర్తనే సత్సాధనము సద్గతినంద ||సనాతన||
నీ తత్త్వము నాకవగతము చేయరా షడ్గుణైశ్వ సంపన్న ||సనాతన||
ఆత్మానాత్మ వివేక జ్ఞానమే సాంఖ్యము తత్ఫలమగు నీ తత్త్వావబోధచే
చిత్తోపరతి కలుగు, నీ దాసుడు యీ హరిదాసునకు యోగ సంసిద్ధిచే ||సనాతన||

**164) నాదనామక్రియ - ఆది తాళమ్**

హరినామ సంకీర్తనే సత్ఫలార్థులకు కల్పతరువు ||హరి||
హరిదాసులకు సదా సదాశ్రయము శుభ ప్రదమగు ||హరి|
సదాచారులు కైవల్యార్థులకు సనాతన సారథి
సదానంద నీసద్గుణ ప్రస్తుతే ప్రశాంతి ప్రదము ||హరి|

**165) భైరవి - చాపు తాళమ్**

సరిగ నీ పద గరిమ పరిపరి యెంచని వారికి దుర్గతేగ ||సరిగ||
నీ చింతయే లేని వారికి జీవిత కాలమెంతున్న వ్యర్థమేగ ||సరిగ||
హరిదాసుల హృదయాంతరాల అలరు అచ్యుత హరి
నిన్నే చింతించిన ఖట్వాంగునకు కలిగెనే కైవల్యము ||సరిగ||

**166) మోహన కల్యాణి - జంపె తాళమ్**

రామ రామ నను మరవకురా మారజనక ||రామ||
సీమ సీమల వెదుకనేల హృదయ సీమనున్న ||రామ||
శ్యామ శ్యామసుందర శ్రీహరిదాసార్చిత సుచరిత
రామ రామ యను నను బిరాన బ్రోవ రారా ||రామ||

**167) మధ్యమావతి - రూపక తాళమ్**

సకల రూపాలు నీవైన విష్ణు మూర్తే నమో నమః ||సకల||
సకల బంధాల పటాపంచలము చేయుదువటనే
సకలము నీవనేరు సుర భూసుర నర వానరులు ||సకల||
సకలానికి ఆధారము ఆరాధ్యుడవైన అనాథనాథ
సకలానికి ఆదివైన హరిదాసావన అవధీశ అవినాశ ||సకల||

**168) రీతిగౌళ - ఆది తాళమ్**

నీదరి చేరి తరించెదనురా రామచంద్ర ||నీదరి||
నీసరి మఱి ఎవరురా అద్వితీయ చైతన్య ||నీదరి||
అవిభాజ్యమగు బ్రహ్మ పదార్థమే శ్రీమహా విష్ణువు నీవని
అరమర లేక అహరహము అర్చించేరు హరిదాసులు ||నీదరి|

**169) దేశి - ఆది తాళమ్**

అవికార అద్వితీయ సర్వ వ్యాపక సర్వాశ్రయుడవే॥అవికార॥
అవినాశ హరిదాసావన పావన నామ పాప విదూర॥అవికార॥
తపస్సులలో తపస్సు నీవని తెలియ జేయు తేజస్స్వరూప
తపమేమి చేసెనో తరుణీ లలామ నీదరి జేర, ఓ తారక రామ॥అవికార॥

**170) సౌరాష్ట్ర - చాపు తాళమ్**

అనంతుడే ఆధారము నామ రూపాత్మక జగత్తునకు॥అనంతుడే॥
అనంత రూపాల అనంత కల్యాణ గుణాల అలరు॥అనంతుడే॥
నిప్పు నార్పు నీళ్ళువలె, చిమ్మ చీకటిని బాపు భానోదయము వలె
సర్వపాపాల పరిహరించు హరిదాసార్చితుని నామ సంకీర్తన॥ అనంతుడే॥

**171) ఆభోగి - రూపక తాళమ్**

మనసు నిలుపు మర్మము తెలుపరా దేవదేవ॥మనసు॥
మనసిజుని కన్న మరకతాంగ నా మనవి వినరా॥మనసు।
మనయింద్రియాల మరచిన హరిదాసుల
మనసులందు అలరు అనంతాత్మ అనంతశ్రీ॥మనసు॥

**172) అఠాణ - చాపు తాళమ్**

ఆకారాలలో నిరాకార నిర్గుణ పరబ్రహ్మ ప్రణవాకార॥ఆకారా॥
సర్వ వ్యాప్తివి సర్వ శక్తివైన సర్వేశ్వర సర్వము నీవేరా॥ఆకారా॥
వైఖరి ఉపాంశువు మానసికమను జపముల స్తవనము చేసేరు
సదా నీపద దాసులు శ్రీహరిదాసులు సర్వక్లేశ బాధా నివృత్తికై॥ఆకారా॥

**173) మోహన - చాపు తాళమ్**

జతగూడునే నీధ్యాన మాత్రాన మనో నిగ్రహాది సిద్ధులు॥జత॥
శ్రీరామ జయరామ అనుచు పలుమారు పలువరించిన॥జత॥
వినుత గుణశీల, విననంతనే జ్ఞాన మొసగు నీశుభ నామము శుభప్రదము
కైవల్య ప్రదము కలి యుగమందు, శ్రీహరిదాసనుత నీ నామ జపముచే॥జత॥

**174) అమీర్కల్యాణి - ఆది తాళమ్**

ముకుంద మురారే మునిజన వంద్య నీవే నా మూలము నా జీవము॥ముకుంద॥
ముక్కంటి రంజక రామ ఎంతైనా చాలు, చాలు నీ చూపొకటి॥ముకుంద॥
సుదర్శనీయము సుమనోహరమగు ముఖ నేత్రద్వయాల
తనరు దరహాస, సుమధురహాస శ్రీహరిదాస మనో వికాస॥ముకుంద॥

**175) కేదారగౌళ - ఆది తాళమ్**

మధురం అతి మధురం హరి చరితమ్॥మధురం॥
అసమాన శుభదం శుకాలాపాభిరామం శ్రీరామమ్
రస గంగాధరం భవహరం భక్తజన పాప విదూరమ్॥మధురం॥

సుర నర సన్నుతం జగదాధారం కలుష విదూరం విష్ణుమ్
సుర జన ప్రపూజితం శ్రీహరిదాస హృన్నివసం అజస్రమ్||మధురమ్||

**176) జయంతసేన - రూపక తాళమ్**

కలనైనా కానరావు మనమంతా నీవైనా||కల||
చలమేలరా రామ మాకుల దైవమంటినే||కల||
ఫలము నీవే నేచేయు నిత్య పూజలకు
నీల నీరద శ్యామ శ్రీహరిదాస లోల||కల||

**177) బృందావనసారంగ - ఆది తాళమ్**

జయ జయ శ్రీరామ జయ జయ జనాశ్రయ||జయ||
జయ జయ శ్రీకర జయ జయ జగదాశ్రయ||జయ||
అజవందిత జనవంద్య శరణం తవ చరణం అనిశమ్
అజునకు ఆది కారణమైన అనాది పురుష అవ్యయ||జయ||
కమల నయన శ్రీహరిదాసులు కొలుచు కోదండ రామ
కమలనాథ అభీష్ట వర ప్రదాయక ప్రశాంతి నిలయమ రామ||జయ||

**178) యదుకులకాంభోజి - ఆది తాళమ్**

అవధరించరా అవ్యాజప్రేమస్వరూప అమరేశ్వర||అవధ||
బింకమేలరా, వనాంతర సీమల కందమూలాల ఆరగించుచు
ఏ వంకో ఏ డొంకో తిరిగి తిరిగి వేసారిన విమల యశస్వి||అవధ||
అవధినాథ అమరనాథ శ్రీహరిదాస హృదయాధీశ
అవని బ్రోవ అవతరించిన నతజన పాల పరమ పావన||అవధ||

**179) దేశ - చాపు తాళమ్**

శ్రీరామచంద్రం రఘుపతిం మనసా స్మరామ్యహం||శ్రీ||
హనుమత్సేవితం అమరజన వందితమ్
అనుపమ గుణాంబుధిం విబుధ సేవితమ్||శ్రీ||
రావణ దర్పహరం సల్లక్షణం లక్ష్మణానుజమ్
అవనిజాశ్రయమ్ శ్రీహరిదాసార్చితమ్ శ్రీదమ్||శ్రీ||

**180) సామ - చాపు తాళమ్**

సలలిత సద్గుణాలయ కరుణాలవాల||సలలిత||
కలుష విదూర శ్రీహరిదాస లోల శ్రీలోల||సలలిత||
రామ రఘురామ నామీద దయ రాదా శ్రీద
రామ జగదభిరామ రమేశ రమా లోల||సలలిత||
వేమారు వేడిననూ వినవేమిరా రామ శ్రీరామ
మారు పలుక వేమిరా మారాము చేయ నేలరా||సలలిత||

**181) ధన్యాసి - ఆది తాళమ్**

శుద్ధబ్రహ్మ పరాత్పర పరంధామ విశుద్ధాత్మవే॥శుద్ధ॥

సరగున పాలింప రారా రఘుకుల రామచంద్ర

సరియైన సర్వేశ్వరుడవు సుర నర విబుధులందు॥శుద్ధ॥

మన్ననలు చేయు వారిని మన్నించు వాడవే

అనధీన అనంత హరిదాసబుధ జనోద్ధారక॥శుద్ధ॥

**182) శుభపంతువరాళి - రూపక తాళమ్**

ఆధివ్యాధి తాప దమన దామోదర॥ఆధి॥

ఆదివి సనాతన సారథివి నీవంద్రు॥ఆధి॥

నాది నాదనుచు నానా వెతల పాలయ్యేను

నీది నీదనుచు నిరతము నీదు భజన సేయు

నీ దాసుడను శ్రీహరిదాసుడను గదరా॥ఆధి॥

**183) ఆభేరి - ఆది తాళమ్**

వందలాది వందనాలు యదు నందనునకు॥వంద॥

అందాలు చిందేటి చందనాంగద శ్రీవరద

బంధాల అనుబంధాల ద్రుంచు శ్రీవంద్య॥వంద॥

ఎందరెందరో ఎంచేటి ఏకాత్మ వేద వేద్య

అందరు ఆరాధించే శ్రీహరిదాస వంద్య॥వంద॥

**184) రీతిగౌళ - రూపక తాళమ్**

అందరిని ఆదరించు హరిదాస నాథ సనాథ॥అందరిని॥

మందస్మిత మధురానాథ మాధవ గోవింద

మందరధర సుందరవదన వందనమందుకొ॥అందరిని॥

మదమాత్సర్యాల మాపు మాకులదైవమ

ముదితమృదు వదనారవింద ముకుంద॥అందరిని॥

**185) హరికాంభోజి - రూపక తాళమ్**

హరి ఓం తత్ సత్ హరి ఓం తత్ సత్ అనరే॥హరి॥

పరికింప ఎల్లెడల పరితాప హరియే పరమమట

హరినే శ్రీహరినే పరిపరి కోరరే సరిగ సరగున॥హరి॥

సిరి విరించి శివాదుల కెల్ల హరియే వరప్రదుడు

సిరి కిరవైన భద్రగిరి యందున్న హరిదాస వరదుని॥హరి॥

**186) శ్రీరాగం - జంపె తాళమ్**

సంచిత కలుషాల సంతరించు అనంతశ్రీ॥సంచిత॥

పెంచిన కొలది పెఱుగు బంధాలు

త్రుంచిన కొలది తునుగు తలపులు ||సంచిత||
ఎంచిన కొలది ఎదుగు హరిదాస వరదునిపై అనురాగము
ఇంచుక తలచరో ఇనకుల పతిని అహరహము అంతరంగాల ||సంచిత||

**187) సారంగ - ఆది తాళమ్**

శ్రీహరి పాదకమల గుణగానమే మధుర గానమిల ||శ్రీ||
సరస రాగ భావ సహిత శ్రుతి లయల విరాజిల్లు హరికీర్తన
గాంధర్వ గానమదే, బ్రహ్మేంద్రాదులు సంస్తుతించు ||శ్రీ||
శ్రీహరిదాసుల మనముల రంజింప జేయు సద్భక్తిసహిత
సంగీతము, శోభిల్లు సప్త స్వరములచే ఇంపుగా సొంపొందు ||శ్రీ||

**188) శుద్ధబంగాళ - చాపు తాళమ్**

మన్నించు వాడవను మన్నన కల మహనీయ ||మన్నించు||
వేలాది వేల మానవులు మద మాత్సర్యాల ఏలేరు నిర్దయతో,
నీదండయే కోరేరు ఈ జగతిని అహరహము నతజనులు ||మన్నించు||
పండిన పాపాలు మెండై, చెండేరు మొండైన నాయకులు, దినమొక
యుగముగ గడుపు దీనులు ఈ హరిదాసులు నిన్నే కొలిచేరురా ||మన్నించు||

**189) యదుకులకాంభోజి - మిశ్రచాపు తాళమ్**

ధన్యుడనౌదు నినుస్మరించిన నిముషమే ఓదయానిధి ||ధన్య||
అన్యచింతలే ఎన్నియొనెంచ నాదలవికాదు నీదయలేదు ||ధన్య||
మాన్యులయ్యేరు నీపదభజన సేవాపరులు శ్రీహరిదాసులు
శూన్యమాయె నాణ్యములేని నాజీవితము ననుకరుణించర
ఏన్యాయమిక శోధించకయ్య చిత్తోపరతియ్యి ప్రశాంతిప్రద ||ధన్య||

**190) శంకరాభరణం - ఆది తాళమ్**

జగద్గురుని జగదీశుని చక్కగ కొలువరే ||జగ||
గురువు లేక గుఱి లేదు చిత్తమునకు
సద్గురువతడే సుజ్ఞాన జ్యోతిర్మయుని ||జగ||
మోక్షార్థులకు హరిదాసులకు అత్యుత్తమము
లక్ష్యమదే ఎన్నగ బాహ్యాభ్యంతర శౌచములు ||జగ||

**191) హుసేని - చాపు తాళమ్**

తెలియరో భద్రగిరి రాముడే దొర ఇలకెల్ల దొడ్డదొర ||తెలియ||
రాసులున్న కండకావరము, దర్పాభిమాన డాంబికముల
అన్ను మిన్ను కానక పరుషత్వమున చెలగు జనులారా ||తెలియ||
అసుర సంపదలచే పొరలుచు హరిదాసుని తత్త్వ సాధనకు
అవాంతరాల కలిగించేరు, కుటిల బుద్ధుల పఱగు పామరులారా ||తెలియ||

**192) శ్రీరంజని - ఆది తాళమ్**

కరుణించి నన్నేలుకొనుమ నాదు దైవమ||కరుణిం||
ఉన్నది ఊడవచ్చు రానట్లుండి గారడి వలె రావచ్చు రాసులు
రాసులుగ, దొఱకదు బ్రహ్మానందము ని ప్రాపు దొఱకనిదే||కరుణిం||
చింతలే చిమ్మచీకట్లు, అజ్ఞానావనికి వెన్నుని వెలుగే
జ్ఞానమని పదేపదే కొలుతురటనే శ్రీహరిదాసులు||కరుణిం||

**193) మధ్యమావతి - ఆది తాళమ్**

హరి గుణ గానం మంగళం పరమమ్||హరి||
పరమ నిధానం పరమానంద భైరవమ్||హరి||
సకల కలిమల భంజనం శ్రీహరి నామం
సకల పాప హరం సుర భూసుర వినుతమ్||హరి||
కైవల్య ప్రదాయకం బ్రహ్మేంద్రాది విబుధ సేవితమ్
దివ్యతేజ సంశోభితం శ్రీహరిదాస సంపూజితమ్||హరి||

**194) సరసాంగి - రూపక తాళమ్**

ఎనలేని నీపద ధ్యానము నాకబ్బెనే ఏకో నారాయణ||ఎన||
ఎనలేని సుఖశాంతులు నాకబ్బునుగా అబ్బురముగ||ఎన||
హరే రామ హరే కృష్ణ యని చాటు జిహ్వచే నిలిచెగా
హరిదాసుని మనము నీ మనోహర గుణ ప్రస్తుతి యందు||ఎన||

**195) కల్యాణవసంతం - ఆది తాళమ్**

అమ్మ మాయమ్మ బిరాన బ్రోవవమ్మా||అమ్మ||
మంచి మర్యాదలు ఎంచ వలెనా ఇందీవరాక్షి
మాయింటి వరదుని మనమార మురిపించు||అమ్మ||
ముచికుంద వరదునితో ముచ్చట లాడువేళ
ముచ్చటించవే ఈ హరిదాసుని విన్నపాలు||అమ్మ||

**196) మోహన - చాపు తాళమ్**

జత గూడునే నీ ధ్యాన మాత్రాన మనో నిగ్రహాది సిద్ధులు||జత||
శ్రీరామ జయరామ అనుచు పలుమారు పలువరించిన||జత||
నీనామము లోకోత్తమము వినినంతనే జ్ఞాన మొసగు వినుత గుణశీల
నీనామ జపమేగ కైవల్య ప్రదము కలి యుగమందు, శ్రీహరిదాసనుత||జత||

**197) శంకరాభరణం - రూపక తాళమ్**

ఆనంద ఘనము జ్ఞాన ఘనము నిత్య ముక్తమటనే||ఆనంద||
అనేక జన్మ పుణ్య పరిపాకమట అక్షయ విభో||ఆనంద||
అనన్య పురుషార్థ బ్రహ్మ పదార్థమైన పరాత్పర

అనవరతము సదాశ్రయుడవైన శ్రీహరిదాసార్చిత ||ఆనంద||

**198) ఆందోళిక - ఆది తాళమ్**

అంబను జగదంబను శుభంకరిని సేవింపరే ||అంబను||
జన్మమిచ్చిన జనని జలజాక్షిని జగదీశ్వరిని
జననమరణ శోక నిరోధిని నిరంజని నితంబిని ||అంబను||
హరిదాస విభుని హృన్నివాసిని సువాసిని
హరిత లోచని లోక పావని పాప విభంజని ||అంబను||

**199) దేవగాంధారి - ఆది తాళమ్**

హరి భజనానందము పొందవే ఓ మనసా ||హరి||
భావ మందున భావ్య మందున పరవశించి ||హరి||
ఆశలు లేకుండ మనో ప్రవృత్తుల గట్టిగ పట్టి
దేవ దేవునిపై నిలిపి ఆత్మ తేజస్సు చొచ్చుటకై ||హరి||
రాసులు రాసులుగ విత్తము పొందినను కూటికే
సరిపోవు, తప్పదు చావు తుదకు, మదిని హరి
రూపము చూడకోరిన దినమే సుదినమంద్రు ||హరి||

**200) యమునాకల్యాణి - ఆది తాళమ్**

వైకుంఠ పురనివాస వెడలి రావయ్యా ||వైకుంఠ||
వెనువెంట శ్రీదేవితో కదలి రావయ్యా ||వైకుంఠ||
అంగరంగ వైభవంబుతో వెడలి రావయ్యా
శ్రీవత్స కౌస్తుభము వెలుగొందు కమనీయ శోభతో ||వైకుంఠ||
శంఖ చక్రాలు పూని మెఱయు చిద్విలాసముతో
శ్రీదేవి మనోహర రాజీవ లోచన రావయ్యా ||వైకుంఠ||
కృపారసము ఉప్పొంగు దరహాస వదనముతో
శ్రీకస్తూరీ తిలక రమ్య గుణధామ రావయ్యా ||వైకుంఠ||

**శ్లోకం|| అహింసా ప్రథమం పుష్పం | పుష్పమింద్రియ నిగ్రః |**
**సర్వభూతదయా పుష్పం | క్షమా పుష్పం విశేషతః |**
**శాన్తి పుష్పం తపః పుష్పం | ధ్యాన పుష్పం తథైవచః |**
**సత్యం అష్టమిదం పుష్పం | విష్ణోర్ ప్రీతికరం భవేత్ ||**

**శ్లోకం|| పాపో ఽ హమ్ పాపకర్మా ఽ హమ్ పాపాత్మా పాపసంభవః**
**త్రాహిమాం కృపయా దేవ శరణాగతవత్సల**
**అన్యథా శరణంనాస్తి త్వమేవ శరణంమమ**
**తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్షో జనార్దన ||**

శ్లోకం॥ అపచారనిమాన్ సర్వాన్ క్షమస్వ పురుషోత్తమ
మంత్రహీనం క్రియాహీనం భక్తి హీనం జనార్దన
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥

శ్లోకం॥ యదక్షర పదభ్రష్టమ్ మాత్రాహీనం తు యద్భవేత్
తత్సర్వం క్షమ్యతామ్ దేవ నారాయణ నమోస్తుతే ॥
అపరాధ సహస్రాణి క్రియాన్తే ऽహర్నిశం మయా
తాని సర్వాణి మే దేవ క్షమస్వ పురుషోత్తమ ॥

అచ్యుతాయ నమః
అనన్తాయ నమః
గోవిందాయ నమః
సర్వేజనాః సుఖినోభవంతు । సర్వలోకాః సుఖినోభవంతు ॥

ఓంతత్సత్ బ్రహ్మార్పణమస్తు
హరిః ఓమ్